ఎస్ఐ విష్ణువర్ధన్‌కు ప్రశంసా పత్రం

విశాలాంధ్ర-వల్లూరు : విధినిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనపరిచిన వల్లూరు ఎస్ఐ ఎం.విష్ణువర్ధన్‌కు గురువారం కడపలో జరిగిన 74వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా ఎస్పీ కే.కే అంబురాజన్ చేతుల మీదుగా ఉత్తమ ప్రశంసాపత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా ప్రశంసా పత్రం అందుకున్న ఎస్సై ఎం.విష్ణువర్ధన్ జిల్లా ఎస్పి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు.

కాంగ్రెస్‌పార్టీకి పూర్వవైభవం తథ్యం తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లె: ప్రస్తుతం తాజా రాజకీయ పరిణామాలు చూస్తే దేశంలోనూ రాష్ట్రంలోనూ కాంగ్రెస్‌పార్టీకి పూర్వ వైభవం తథ్యమని ఆ పార్టీ మీడియా చైర్మన్ తులసిరెడ్డి ధీమా వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2019లో జరిగిన గత సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి 52 లోక్‌సభ సీట్లు వచ్చాయన్నారు. ఇండియాటుడే తాజా సర్వే అంచనా ప్రకారం ఇప్పటికిప్పును ఎన్నికలు జరిపితే కాంగ్రెస్ పార్టీకి 191 సీట్లు వస్తాయని జోస్యం చెప్పారు. అంటే గత ఎన్నికల కంటే 139 సీట్లు పెరుగుతాయి. దీన్నిబట్టి దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ భారీగా పుంజుకున్నట్లు అర్థమవు తుందన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల లోపు కాంగ్రెస్ పార్టీ మరింత వేగం పుంజు కుంటుందని, దాదాపు 300 లోక్‌సభ సీట్లు వస్తాయని తులసి రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ప్రత్యేకహోదా అమలు కావాలని, రాయలసీమకు, ఉత్తరాంధ్రకు బుందేల్ ఖండ్ తరహా అభివృద్ధి ప్యాకేజీ అమలు కావాలని, పోలవరం పూర్తికావాలని, కడప జిల్లాలో స్టీల్ ప్లాంట్, దుగరాజపట్నంలో ఓడరేవు రావాలని రాష్ట్ర ప్రజలు ప్రగాఢంగా నమ్ముతున్నారన్నారు. వీటిని సాధించే శక్తి కాంగ్రెస్‌కు తప్ప మరే పార్టీలకు లేదన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో కూడా కాంగ్రెస్‌కి పూర్వవైభవం వస్తుందన్న నమ్మకాన్ని తులసిరెడ్డి వ్యక్తంచేశారు.

జమున మృతిపై తులసిరెడ్డి విచారణ: ప్రముఖ సినీ నటి, మాజీ పార్లమెంటు సభ్యురాలు జమున మృతి పట్ల డాక్టరు తులసిరెడ్డి విచారం వ్యక్తంచేశారు. ఆయన మాట్లాడుతూ జమున సినీరంగంలో విలక్షణమైన నటిగా పేరు తెచ్చుకుందన్నారు. నటనలో ఆమెకు ఆమే సాటి అని కొని యాడారు. ఆమె పవిత్రాత్మకు శాంతిచేకూరాలని దేవుడిని ప్రార్థించారు.

నృత్య ప్రదర్శనలో చైతన్య విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-వేంపల్లె: 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని కడప పేరెడ్ గ్రౌండ్ నందు జిల్లా కలెక్టర్ విజయ రామరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో వేంపల్లి శ్రీ చైతన్య విద్యార్థులు ప్రతిభ చూపారు. ఈ సందర్భంగా వీరు ప్రదర్శించిన సీటి ఫ్యా ట్రటిక్ నృత్యంలో భారత దేశంలోని వివిధ రాష్ట్రాల సాంప్రదాయ రీతులను చూపించి నాట్యంలో అద్భుతమైన ప్రతిభను కనబరిచినందుకు కలెక్టర్ అవార్డుతో పాటు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అన్బు రాజన్, ఆర్డిడి ప్రతాప్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ సి.ఎం. సాయి కాంత్ వర్మ, డీఈఓ దేవరాజు తదితర ప్రముఖులు పాల్గొన్నారు. అద్భుత ప్రతిభాను కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ చక్రపాణి రెడ్డి అభినందనలు తెలియజేశారు.

ధ్వజస్థంభ ప్రతిష్ట మహోత్సవం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక ముద్దనూరు రోడ్డు లోని శ్రీశ్రీశ్రీ చౌడేశ్వరి దేవి దేవస్థానం ప్రాంగణంలో ఫిబ్రవరి 3వ తేదీ నుండి 5వ తేదీ వరకు నూతన ధ్వజస్థంభ ప్రతిష్ట మహోత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు. 3వ తేదీ శుక్రవారం ఉదయం గోమాత, గంగ, మహాగణపతి పూజలతో ఉత్సవాల కు అంకురార్పణ జరగనుంది. ఆ రోజు సాయంత్రం శ్రీమారుతీ భజన మండలి వారిచే భజన కార్యక్రమం జరుగనుంది. శనివారం కూడా అమ్మవారికి ప్రత్యేక పూజలతో పాటు శ్రీలక్ష్మీ మదనగోపాలస్వామి కోలాటం కలదు. ఆదివారం ప్రత్యేక పూజలతో పాటు ధ్వజస్థంభ స్థాపన జరుగనుంది. మధ్యాహ్నం భక్తులకు పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. స్థానిక సూర్య ట్రాన్స్‌పోర్టు అధినేత సానేపల్లి వెంకటప్రసాద్‌రెడ్డి తల్లిదండ్రులు నరసింహారెడ్డి, రామసుబ్బమ్మ దంపతులు అన్నదాన కార్యక్రమానికి తమ సహకారం అందిస్తున్నారు. కాగా 5వ తేదీ శుక్రవారం నుండి 17వ తేదీ శుక్రవారం వరకు ఆలయం వద్ద ఎలాంటి జంతుబలులు జరగవని వాటిని ఆయా రోజుల్లో నిషేధించడమైనదని ఆలయ కమిటీ తెలిపింది.

స్మశాన వాటిక ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర-గోపవరం : మండలం లక్కోరు పల్లె ఎస్సీ కాలనీకి స్మశాన వాటిక లేక కిలోమీటర్ దూరం మోసుకెళ్లి వంకలో ఖననం చేసుకునే దుస్థితి ఏర్పడిందని సిపిఐ మండల కార్యదర్శి గూడూరు పెంచలయ్య దళిత కుల పోరాట సమితి జిల్లా సహాయ కార్యదర్శి సుబ్బరాయుడు పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం కాల్వపల్లి పంచాయతీలోని లక్కోరుపల్లె ఎస్సీ కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ కాలనీ అభివృద్ధికి దూరంలో ఉందని సరైన బిల్డింగ్ లేక ఉన్నారని అదేవిధంగా తరతరాలుగా అక్కడే నివాసం ఉన్న ఇంతవరకు స్మశాన వాటిక లేకపోవడం దురదృష్టకర మన్నారు. ప్రభుత్వం స్మశాన వాటికలను తక్షణమే ఏర్పాటు చేయాలని జీవో పాస్ చేసిన ఇంతవరకు రెవెన్యూ అధికారులు దళితవాడలను సందర్శించి వారి సమస్యలను తీర్చడంలో విఫలమయ్యారని వారు విమర్శించారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు మండలంలోని ఎస్సీ కాలనీ పర్యటించి స్మశాన స్థలాలను స్మశాన వాటికను, ప్రహరీ గోడలను ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనరసయ్య ఓబులయ్య గ్రామస్తులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ నిలిపివేత

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరు విద్యుత్ సబ్ స్టేషన్లో మరమ్మత్తులు చేపట్టనున్న నేపథ్యంలో 28-01-2023 శనివారం రోజున ఉదయం 8-30 గంటల నుండి సాయంత్రం 5-00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుంది. కావున మైదుకూరు పట్టణ మరియు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు గమనించి సహకరించగలరని అసిస్టెంట్ ఇంజనీర్ 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ వారు తెలిపారు.

బూడిద టిప్పర్లను అడ్డుకున్న స్థానికులు

ఘటనా స్థలానికి ఎస్ఐ కృష్ణయ్య- నిర్వాహకుల హామీతో శాంతించిన ప్రజలు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ఎర్రగుంట్ల ప్రాంతంలోని సిమెంటు పరిశ్రమలకు అవసరమైన ఫ్లయాష్‌ను (బూడిద) ఇక్కడికి సమీపంలోని రాయలసీమ థర్మల్ విద్యుత్ కేంద్రం నుండి (ఆర్టీపీపీ) ట్యాంకర్లు, టిప్పర్ల ద్వారా రవాణా అవుతున్న విషయం అందరికీ తెలిసిందే. అయితే ఇటీవలి కాలంలో టిప్పర్లు తడి ఫ్లయాష్‌ను తరలిస్తూ రోడ్లపై యథేచ్ఛగా బూడిదను విదిలిస్తూ వెళ్లడం జరుగుతోంది. తడి బూడిద ఆరిన అనంతరం పొడిగా మారి వాహనాలు వెళ్లే ప్రతిసారి స్థానికులపై వెదజల్లబడుతోంది. ఈ బూడిద కళ్లలో పడిన వెంటనే భగ్గున మండుతుండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ ప్రభావం రోడ్ల వెంబడి ఉన్న దుకాణాలు, నివాసితులు, పాదాచారులు, ద్విచక్రవాహనదారులు తీవ్ర అసౌకర్యంతో పాటు అనారోగ్యానికి గురవుతున్నారు. ముఖ్యంగా శ్వాసకోస వ్యాధులు, కళ్ల జబ్బుల బారిన పడుతున్న వారి సంఖ్య నానాటికీ అధికమవుతోంది. ఈ నేపథ్యంలోనే మాలేపాడు, పోట్లదుర్తి, చిలమకూరు తదితర గ్రామాల ప్రజలు ఫ్లయాష్ టిప్పర్లను అనేక దఫాలు అడ్డుకున్న సంగతి కూడా విదితమే. అయినప్పటికీ టిప్పర్ల యజమానులు ప్రజల డిమాండ్‌ను ఖాతరు చేయకుండా ఇష్టానుసారం రవాణా కొనసాగిస్తున్నారు. ముఖ్యంగా ఎర్రగుంట్ల పట్టణ ప్రధాన రహదారులు బూడిదతో నిండి తెల్లగా దర్శనమిస్తున్నాయి. ఈ కారణంగా పట్టణవాసులు సోషల్ మీడియా వేదికగా అధికారులకు ఫిర్యాదులు చేస్తున్నప్పటికీ స్పందించిన దాఖలాలు లేవు. ప్రజలు వ్యాధులతో ప్రొద్దుటూరు, కడప, కర్నూలు, తిరుపతి, హైదరాబాద్ వంటి ప్రాంతాల్లో చికిత్సలు పొందుతూ ఆర్థికంగా నష్టపోవాల్సి వస్తోంది. టిప్పర్ల యజమా నులు మాత్రం రూ.లక్షలు ఆర్జిస్తూ దర్జాగా జీవిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతుండడం పట్ల తీవ్ర నిరసనలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో శుక్రవారం పట్టణం నుండి వేంపల్లె రోడ్డు ద్వారా జువారి సిమెంటు పరిశ్రమకు వెళుతున్న టిప్పర్‌ను ఆ ప్రాంత ప్రజలు పురపాలిక కోఆప్షన్ సభ్యులు దాసరి సూర్యనారాయణరెడ్డి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎంవి సుబ్బారెడ్డి, మల్లు కేశవరెడ్డి తదితరులు అడ్డుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈలోపు అక్కడికి చేరుకున్న ఎస్ఐ వెంకటకృష్ణయ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. విషయం తెలుసుకున్న టిప్పర్ యజమాని మల్లికార్జునరెడ్డి అక్కడికి చేరుకొని ఇకపై బూడిద రవాణా సమయంలో తగు జాగ్రత్తలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. దీంతో శాంతించిన వారు అక్కడి నుండి నిష్క్రమించారు. టిప్పర్ యజమాని తను ఇచ్చిన హామీ నెరవేర్చని పక్షంలో తిరిగి వాహనాలను అడ్డుకోవడంతో పాటు ప్రజాప్రయోజనాల వ్యాజ్యం కింద న్యాయస్థానంలోకేసు వేస్తామని వారు హెచ్చరించారు. అలాగే వాతావరణ కాలుష్య నియంత్రణ మండలిని ఆశ్రయిస్తామని వారు గుర్తుచేశారు.

ప్రయివేట్ ఎలక్ట్రీషియన్‌ల ఐక్యత అభినందనీయం: ఎస్ఐ చిరంజీవి

విశాలాంధ్ర-పులివెందుల: ప్రవేటు ఎలెక్ట్రీషియన్‌ల ఐక్యత అభినందనీయమని ఎస్ఐ చిరంజీవి పేర్కొన్నారు. 4 వ వార్షికోత్సవం సందర్భంగా పులివెందుల ప్రైవేట్ ఎలక్ట్రీషియన్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో పట్టణంలోని వైయస్ఆర్ ఉర్దూ షాదీఖానాలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో 40 మంది ఎలక్ట్రీషియన్‌లు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. రక్తదానం చేసిన ఎలక్ట్రీషియన్‌లను ఆయనతో పాటు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ దివ్య శ్రీ ఎ అభినం దించారు. వారు మాట్లాడుతూ పులివెందుల ప్రాంత ప్రైవేట్ ఎలక్ట్రీషియన్‌ల ఐక్యత అభినందనీయమని, అందులో రక్తదానం చేయడం అంటే ప్రాణదానంతో సమానమన్నారు. ఇదే స్ఫూర్తితో ఐక్యత తో ప్రతి ఒక్కరూ ఎలక్ట్రీషియన్ అసోసియేషన్‌ను ఆదర్శం గా తీసుకుని సామాజిక స్పృహతో ముందుకు రావాలని వారు కోరారు. ఈ సందర్భంగా చిరంజీవి, డాక్టర్ దివ్య శ్రీలు ఇరువురు కలిసి అసోసియేషన్ అధ్యక్షులు సుభాన్‌ల చేతులమీదుగా ఎలక్ట్రీషియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన జెండాను ఆవిష్కరించారు. అనంతరం లక్కీ డీప్ ల కూపన్ ల ద్వారా బహుమతులు అందజేశారు. కార్యక్రమం లో అసోసియేషన్ అధ్యక్షులు సుభాన్, రాము, ఓబులేసు, శివప్ప, వరదరాజా, బాబాజీ, రక్తనిధి సిబ్బంది ల్యాబ్ టెక్నీషియన్ మహమ్మద్ రఫీ, హనుమకుమార్, అన్నమ్మల్, జయశ్రీ, చంద్రకళ, చిలకమ్మ, సుందర్ రాజు, నరసింహ, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కార్మికుడు బీమాను కలిగి ఉండాలి

విశాలాంధ్ర-వేంపల్లె: ప్రతి విద్యుత్ కార్మికుడు భీమాను కలిగి ఉండాలని సిఐ వెంకటేశ్వర్లు అన్నారు. ఎలక్ట్రిషియన్ డే సంధర్బంగా శుక్రవారం వేంపల్లె ప్రయివేటు ఎలక్ట్రిషియన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక మైయిన్ బజార్ లో ఏర్పాటు చేసిన జెండాను ఆయన ఎగుర వేశారు. అలాగే సీనియర్ ఎలక్ట్రిషియన్స్ కార్మికులను శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మానవ జాతిని ప్రభావితం చేసిన విద్యుత్ బల్బు, ఫోనోగ్రాఫ్ లాంటి అనేక ఉపకరణాలను రూపొందించిన ఒక గొప్ప అమెరికన్ శాస్త్రవేత్త, వ్యాపారవేత్త థామస్ ఆల్వా ఎడిసన్ అన్నారు. విద్యుత్ ఉపకరణాలు కనుగొని ఎందరో కార్మికులకు ఉపాధి అవకాశాలు కల్పించిన ఘనత థామస్ ఆల్వాకు దక్కుతుందన్నారు. విద్యుత్ కార్మికులు థామస్ ఆల్వాను మరవరాదని చెప్పారు. విద్యుత్ శక్తి ఉత్పత్తి, మాస్ కమ్యూనికేషన్, సౌండ్ రికార్డింగ్, మోషన్ పిక్చర్స్ వంటి రంగాలలో అనేక పరికరాలను థామస్ ఆల్వా ఎడిసన్ అభివృద్ధి చేసినట్లు చెప్పారు. అనంతరం ఎలక్ట్రీషియన్స్ అసోసియేషన్ సభ్యులు అందరూ కలిసి సిఐ వెంకటేశ్వర్లును శాలువతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు అబ్దుల్ హకీం, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ గౌస్, సహాయ కార్యదర్శులు యస్దాన్, బాబాఫకృద్దీన్, కోశాధికారి బాబా ఫకృద్దీన్, జిలాన్ బాషా, రాజు, ధనుంజయ, నాగిరెడ్డి, అల్లాబకష్, ముబారక్, రమేష్, షబ్బీర్, అహమ్మద్ పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బొజ్జా తిరుమలేష్ ఎన్నిక

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : ఆంధ్రప్రదేశ్ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కడప జిల్లాకు చెందిన బొజ్జా తిరుమలేష్ 2054 ఓట్ల ఆదిత్యంలో గెలిచారు. ఇండియన్ యూత్ కాంగ్రెస్ ఆదేశాల మేరకు ఏపీ యూత్ కాంగ్రెస్ ఎన్నికల లెక్కింపు ప్రక్రియ శుక్రవారం పూర్తయ్యాయి సంబంధిత వివరాలు వెబ్సైట్లో పొందుపరిచారు. గత రెండు నెలల నుంచి నిర్వహించిన ఎన్నికల్లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సుమారు 37 మంది పోటీ చేశారు. శుక్రవారం ఓట్ల లెక్కింపు అనంతరం విజేతల పేర్లను ప్రకటించారు. అందులో కడప జిల్లాకు చెందిన బొజ్జా తిరుమలేష్ అత్యధిక ఓట్ల మెజారిటీతో ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా తిరుమలేష్ మాట్లాడుతూ 2024 ఎన్నికలే లక్ష్యంగా యూత్ కాంగ్రెస్ రెట్టింపు ఉత్సాహంతో పనిచేస్తుందన్నారు.

విద్యా వ్యవస్థను నాశనం చేస్తున్న పాలక ప్రభుత్వాలు : పీడీఎస్‌యు

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : రాష్ట్రంలో విద్య వ్యవస్థ రద్దుకై విద్యార్థులు, యువజనులు తిరుగుబాటు చేయాలని పి.డి.ఎస్.యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ పిలుపునిచ్చారు. నగరంలోని గురువారం సాయంత్రం సెయింట్ జోసెఫ్ జూనియర్ కళాశాలలో జిల్లా కార్యవర్గ ముఖ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సొంత జిల్లాలోనే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థుల నుండి విద్యాశాఖ అధికారులు భారీగా ముడుపులు తీసుకొని నకిలీ ఓట్లను నమోదు సిగ్గు చేటన్నారు. తక్షణమే వాటిని గుర్తించి చర్యలు తీసుకోవాల న్నారు. ఆర్కిటెక్చర్ యూనివర్సిటీలో, వేంపల్లి ఐఐటీలో అవుట్ సోర్సింగ్ నియామకాలలో అక్రమాలు నిబంధనలుకు విరుద్ధంగా వివిధ రకాల పోస్టులు అక్రమాలు జరిగాయని, సర్వశిక్ష అభియాన్‌లో అక్రమాలు అనేకం అని, నాడు నేడు పనులు నాశిరకంగా, ఆధ్వాన్నంగా వున్నా కూడా ప్రభుత్వ పాఠశాలల పనులకు అధికార పార్టీ నాయకులకు అనుకూలంగా బిల్లులు మంజూరు చేశారని అయినా చర్యలు శూన్యం అన్నారు. మధ్యాహ్నం భోజనం పథకం విద్యార్థులకు నాణ్యత లేకుండా అందుతుం దని, స్థానికంగా ప్రభుత్వ వసతి గృహాల అధికారులు ఉండేటట్లు చర్యలు తీసుకోకుండా ప్రతి నెల వసతి గృహ అధికారుల నుండి జిల్లా అధికారులు మాముళ్లు తీసుకుంటున్నారని దీని పైన జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవడం లేదన్నారు. వీటిపై ప్రభుత్వం దృష్టి పెట్టి చర్యలు తోసుకోవాలని లేని పక్షంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పిడియస్‌యు రాష్ట్ర సహాయ సహాయ కార్యదర్శి ఎం.అంకన్న, పిడియస్‌యు జిల్లా కార్యదర్శి ఓ.నాగేంద్రబాబు, పీడీయస్‌యు జిల్లా నాయకులు పిడిఎస్‌యు నాయకులు బాదుల్లా, నరసింహ, సుభాషిని, అనూష, శ్రావణి, సింధూరి, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ సేవలకు ప్రశంసా పురస్కారం

విశాలాంధ్ర - లక్కిరెడ్డిపల్లి: వైద్య రంగంలో వృత్తినే దైవంగా భావించి ప్రజా శ్రేయస్సు కోసం అహర్నిశలు కృషిచేసిన డాక్టర్ జినత్ బేగం సేవలను గుర్తించి గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని అన్నమయ్య జిల్లా కలెక్టర్ పి ఎస్ గిరీష, డి ఎం హెచ్ ఓ కొండయ్య సమక్షంలో రెండు ప్రశంసా పత్రాలను అందజేశారు. రాయచోటి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో నిత్యం అందుబాటులో ఉంటూ తనదైన శైలిలో గైకాలజిస్ట్ గా జినత్ బేగం సేవలు ప్రశంసనీయమ న్నారు. ఈ సందర్భంగా డాక్టర్ జీనత్ బేగం మాట్లాడుతూ తన మీద నమ్మకముతో చేసిన సేవలకు రెండు ఉత్తమ ప్రశంసా పత్రాలు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. రానున్న రోజుల్లో కూడా ఇదే స్ఫూర్తితో ప్రజలకు అన్నివేళలా సహాయ సహకారాలు అందిస్తానన్నారు. డాక్టర్ జినత్ బేగం కు రెండు ఉత్తమ ప్రశంసా పత్రాలు అందుకున్న సందర్భంగా సహచర ఉద్యోగులు ఆమెను శాలవాతో సత్కరించి ఘనంగా సన్మానించారు.

యస్నిక హాస్పిటల్ ప్రారంభం

విశాలాంధ్ర-చెన్నూరు : చెన్నూరు కొత్త రోడ్ నందు నూతనంగా ప్రారభించిన యస్నిక హాస్పిటల్ పూజా కార్యక్రమంలో చెన్నూరు ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్, మండల కన్వీనర్ జియన్ భాస్కర్ రెడ్డి, వైస్సార్సీపీ రాష్ట్ర సమన్వయకర్త ఆర్‌విఎస్ఆర్, యస్నిక హాస్పిటల్ డాక్టర్ రాంగోపాల్, టిఎన్‌చంద్రా రెడ్డి, ఎస్టీ సెల్ కన్వీనర్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

సీమ ద్రోహులతో జతకట్టడం చారిత్రక తప్పిదం

పవన్‌కల్యాణ్ తీరుపై యునైటెడ్ ఫోర్స్ ఆగ్రహం

విశాలాంధ్ర-పులివెందుల: రాయలసీమ ద్రోహులతో జనసేనపార్టీ అధినేత పవన్‌కల్యాణ్ జతకట్టడం చారిత్రక తప్పిదమని, ఇటీవల ఆయన చేసిన వ్యాఖ్యల పట్ల యునైటెడ్ ఫోర్స్ ఆగ్రహం వ్యక్తంచేసింది. ఈ సందర్భంగా యునైటెడ్‌ఫోర్స్ అధ్యక్షుడు తిప్పిరెడ్డి నాగార్జునరెడ్డి మాట్లాడుతూ గత ఎన్నికలకు ముందు అనంతపురం జిల్లాకు కరువు యాత్ర పేరుతో వచ్చిన పవన్ కల్యాణ్‌ను రాయలసీమ ఉద్యమకారులు కలవడానికి ప్రయత్నిస్తే కరువుకు కారకులైన అధికార పార్టీ నాయకుల ఇళ్లకు వెళ్లి తేనీటి విందు చేసుకుని పారిపోయారన్నారు. తుంగభద్ర సమాంతర కాలువను రాకుండా చేసిన పార్టీలను, కడపకు ఉక్కు పరిశ్రమ రాకుండా తప్పుడు నివేదికలను కేంద్రానికి పంపి ఓబులాపురం మైన్స్ అక్రమ మైనింగ్‌ను పార్టీ నాయకులే చేసుకునేలా చేసిన పార్టీలను, కరువుతో వలసలు వెళ్తున్న కొంత మంది ఆత్మాభిమానంతో ఆత్మ హత్యలు మరి కొంత మంది మన రాయలసీమలో ఉంటే మన రాయలసీమ రైతులను హేళన చేస్తూ రెయిన్ గన్నులు, మేఘమథనాలు అని ఎక్కిరి చేష్టలు చేసే పార్టీలను ,ప్రభుత్వాలను పవన్ కల్యాణ్ ప్రశ్నించకుండా కరువులకు కారకులైన అధికార పార్టీ నాయకుల ఇళ్లకు వెళ్లడంలో ఆంతర్యమేమిటని ఆయన ప్రశ్నించారు. మూడో కూటమిగా వైసీపీ, టీడీపీలను ఎదిరించి ప్రత్యామ్నాయ శక్తిగా ఎదుగుతాడని ప్రజల కొండంత ఆశను సర్వ నాశనము చేశారని ధ్వజమెత్తారు.. ఆ సామర్థ్యము లేదని ఏదో పార్టీ దగ్గర ఎదగాలనే ఆయన ఆశ యువతను బాగా నిరుత్సాహ పరిచిందన్నారు. రాయలసీమ ఉద్యమకారులకు ప్రత్యేక రాయలసీమ డిమాండ్ తప్ప వేరే మార్గం కనిపించలేదన్నారు. ప్రతి ఏదాది 30టీఎమ్‌సీల నీరు పట్టని విధంగా పూడికతో నష్టపోతూ ఉన్న తుంగభద్ర నీటిని రాయలసీమ రైతు కావాలని కోరతూ ఉన్నారన్నారు. శ్రీశైలం ప్రాజెక్టులో కూడా 100టీఎమ్‌సీల నీరు పట్టని విదంగా పూడిక చేరి వచ్చిన వరదనీటిని సముద్రము పాలు కాకుండా ఐకానిక్ బ్రిడ్జ్ బదులుగా బ్రిడ్జ్ కమ్ బ్యారేజీ నిర్మించి మన రాయలసీమ ప్రాంతన్ని బతికించమని ప్రజల పక్షాన తాము కోరుతున్నామన్నారు.

విభజన చట్టంలో ఉన్న కడప ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేసి యువత ఉద్యోగాల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లకుండా ఉద్యోగ కల్పన చేయమని మన రాయలసీమ విద్యార్థుల తరుపున నిరుద్యోగ యువత ఈ రాజకీయ పార్టీలను నిత్యము కోరుతోందన్నారు. ఇలాంటివి ఎన్నో ఎన్నెన్నో సమస్యలను గాలికి వదలి మన రాయలసీమ ఉద్యమాన్ని హేళన చేయడం ఈ రాజకీయ నాయకులకు సరదాగా మారిందని, శ్రీ బాగ్ ఒప్పందాన్ని తుంగలో తొక్కి ఏపిలో మరోసారి అభివృద్ధి కేంద్రీకరణ కోస్తాలోనే చేయాలనే దురాశతో అన్ని ప్రభుత్వాలు, అన్ని రాజకీయ పార్టీలు దూకుడుగా వెళ్తుంటే రాయలసీమ బిడ్డలు చూస్తూ ఊరుకోరన్నారు. సీమ ప్రజల ఆకాంక్ష మేరకు తాము ప్రత్యేక రాయలసీమ నినాదంతో ముందుకు వెళతామని ఆయన స్పష్టంచేశారు.

రసపుత్ర రజనీ పార్టీ నుండి తొలగింపు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: దొంగనోట్ల చలామణి కేసులో ఉన్న బొంది లి కార్పొరేషన్ డైరెక్టర్ రసపుత్ర రజనీని కార్పొరే షన్ పదవి నుండి తొలగిస్తూ బీసీ కార్పొరేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీ జీ.జయలక్ష్మి ఉత్తర్వులు జారీ చేసిందని పద్మశాలీ కార్పొరేషన్ చైర్మెన్ జింకా విజయలక్ష్మి పేర్కొన్నారు. స్థానిక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ దొంగనోట్లు చలామణి చేస్తూ బెంగుళూరులో పోలీసులకు చిక్కిన రసపుత్ర రజనీపై కేసు నమోదు కావడంతో రజనీని పార్టీ నుండి మరియు పదవి నుండి తొలగించాలని ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి అధిష్టాణం దృష్టికి తీసుకువెల్లడంతో పార్టీ నుండి, పదవి నుండి తొలగించడం జరిగిందన్నారు. టీడీపీలో లక్ష్మీనారాయణమ్మపై చర్యలు ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించింది. దొంగలను ప్రోత్సహించడం టీడీపీకి చెల్లుతుందన్నారు. అదే వైఎస్సర్ సీపీ పార్టీ వెంటనే క్రమశిక్షణ చర్యలు తీసుకొని, తొలగించడం జరుగుతుందన్నారు. ఒకరిపై బురదజల్లే ముందు తాము ఎలాంటి వారమో తెలుసుకొని బురద జల్లాలని ఆమె హితవు పలికారు. ఈ సమావేశంలో అరకటిక కార్పొరేషన్ డైరెక్టర్ ఉమామహేశ్వరి, సగర కార్పొరేషన్ డైరెక్టర్ ఉప్పర మురళీ, దేవాంగ కార్పొరేషన్ డైరెక్టర్ నాగలక్ష్మి నరసింహారావు, తొగలవీర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ చందం రవికృష్ణ, బలిజ కార్పొరేషన్ డైరెక్టర్ టి.వెంకటరమణ పాల్గొన్నారు.

ప్రమోషన్‌కు వెల్లిన తహసీల్దార్‌కు ఘనసన్మానం

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: బ్రహ్మంగారి మఠం మండలం ఇంచార్జ్ తహసీల్దార్ రమేష్‌రెడ్డి కలసపాడు తహసీల్దార్‌గా విధులు నిర్వహిస్తూ బ్రహ్మంగారి మఠం రెవెన్యూ ఇంచార్జ్ తహసీల్దార్‌గా కొద్ది నెలలుగా మఠంకు బాధ్యతలు చేపట్టి విధులు నిర్వహిస్తు న్నారు. అదేవిధంగా తెలుగుగంగ డిపార్ట్‌మెంట్ అధికారిగా, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో ఆయన విధులకు హాజరు కావడంతో బ్రహ్మంగారి మఠం రెవెన్యూ సిబ్బంది శుక్రవారం తన కార్యాలయం వద్ద ఘనంగా సన్మానం చేశారు. వీరబ్రహ్మేంద్ర స్వామి ఆశీస్సులతో తనకు ప్రమోషన్ రావడం గర్వంగా ఉందని అన్నారు. సర్వేయర్ వెంకటలక్ష్మి, జాస్మిన్‌లు మాట్లాడుతూ తక్కువ కాలంలోనే ఇంచార్జ్ తహసీల్దార్ గా విధులు నిర్వహిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ రెవెన్యూ రికార్డులను పరిశీలనలో కొన్ని సూచనలు, సలహాలు అందించేవారని, ఒక మంచి అధికారి బదిలీపై వెల్లడం బాధాకరంగా ఉందన్నారు. ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి బదిలీలు, ప్రమోషన్లు తప్పవని అన్నారు. రెవెన్యూ అధికారుల వీఆర్ఏల సంఘం అధ్యక్షుడు కల్లూరు సిద్ధయ్య సంఘం తరపున పూలమాలలతో ఆయనను సత్కరించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు, వీఆర్ఏలు తదితరులు పాల్గొన్నారు.

లోకేష్ సభ విజయవంతం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : రాష్ట్ర ప్రయోజనాల కొరకు తెలుగుదేశం పార్టీ నారా లోకేష్ చేపట్టిన యువ గళం పాదయాత్ర కుప్పంలో ఏర్పాటుచేసిన సభ విజయవంతం అయిందని టిడిపి కడప నియోజకవర్గం ఇన్చార్జి అమీర్ బాబు అన్నారు. శుక్రవారం కుప్పంలో జరిగిన బహిరంగ సభకు రాష్ట్ర నలుమూలల నుండి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున హాజరై యువ గళం పాదయాత్ర దిగ్విజయంగా పూర్తి చేయాలని ప్రజలందరూ కోరారు అన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై ప్రజలకు తెలిపేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టారని తెలిపారు. ఈ పాదయాత్రకు అడుగున అడుగున కార్యకర్తలు వాలంటీర్లుగా వ్యవహరించి పాదయాత్రలో ఎటువంటి అవాంఛనీలు జరగకుండా చూసుకుంటారని ఈ పాదయాత్ర కుప్పం నుండి ఇచ్చాపురం వరకు దిగ్విజయంగా పూర్తి చేయాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికులకు మెస్‌చార్జీలు పెంచాలి

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మధ్యాహ్న భోజన(జగనన్నా గోరుముద్ద) పథకంలో మెస్ బిల్లులు పెంచాలనీ, కనీస వేతనం రూ.10వేలు ఇవ్వాలని, ఉద్యోగభద్రత కల్పించాలని ఏపీ మధ్యాహ్న భోజనం వర్కర్స్ యూనియర్ పట్టణ అధ్యక్షులు శారదాదేవి, ప్రధాన కార్యదర్శి రమీజలు మండల తహసీల్దార్‌కు మరియు మండల విద్యాశాఖ అధికారికి వినతి పత్రాలు అంద చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏపీ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జనవరి 30వ తేదిన నియోజికవర్గం ప్రొద్దుటూరులో ఉన్న అన్ని పాఠశాలల్లో వంట బంద్ కార్యక్రమం చేపట్టి, కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం గోరుముద్ద పథకం మెనూను అనుగుణంగా మెస్‌చార్జీలు పెంచి ప్రతి విద్యార్థికి కనీసం రూ.20ఇవ్వాలని, కార్మికులపై రాజకీయ వేధింపులు అరికట్టాలని, అదేవిధంగా నాణ్యమైన బియ్యం, కోడిగుడ్లు సరఫరా చేయాలని డిమాండ్‌చేశారు. ప్రభుత్వమే గ్యాస్ సిలిండర్లు సరఫరా చేయాలని, వంటగది పాత్రలు, నీటి సౌకర్యం కల్పించాలని, 60సంవత్సరాలు నిండిన వారికి రూ.3000 పెన్షన్ ఇవ్వాలని అన్నారు.

వైఎస్ఆర్ ఏఎఫ్‌యూ ఫలితాలు విడుదల

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలోని డాక్టర్ వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్‌ఆర్ట్స్ విశ్వవిద్యాలయంలో స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ కాలేజ్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ విభాగాలకు సంబంధించిన (ఆర్21మొదటి సెమిస్టర్,ఆర్20 రెండవ సెమిస్టర్,ఆర్20 మూడవ సెమిస్టర్) సప్లిమెంటరీ పరీక్షా ఫలితాలను విశ్వవిద్యాలయ ఇన్చార్జి వైస్ చాన్సలర్ (ఎఫ్ఏసీ) ఆచార్య ఫాజుల్ రెహమాన్ విడుదల చేశారు. ఇ న్చార్జి వైస్ చాన్సలర్ (ఎఫ్ఏసీ) ఆచార్య ఫాజుల్ రెహమాన్ మాట్లాడుతూ 73శాతం మంది ఉత్తీర్ణులైనట్టు తెలిపారు. పరీక్ష ఫలితాలను కళాశాలల వెబ్సైట్ లో పొందుపరిచామన్నారు. ఈ కార్యక్రమంలో వెంకట సుబ్బయ్య, రాజేష్ కుమార్ రెడ్డి,వై. పవన్ కుమార్ రెడ్డి, దయ ప్రకాష్ రెడ్డి, లక్ష్మి ప్రవళిక తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
వైఎస్ఆర్ కడప జిల్లా



ఎలక్ట్రీషియన్స్ అసోసియేషన్ సేవలు ప్రశంసనీయం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ప్రజలకు తమవంతుగా సేవలు అందిస్తూ జీవనం సాగిస్తున్న ప్రైవేటు ఎలక్ట్రికల్ వర్కర్లు సంఘటిత సమయాలలో అవసరమైన తమవంతుగా ఎలక్ట్రీషియన్ యూనియన్ అందుబాటులో ఉంటు సహాయ సహకారాలు అందించుకుంటూ ముందుకు సాగాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అంజద్ బాష తెలిపారు. కడప నగరంలోని నూర్జహాన్ కల్యాణ మండపంలో ప్రైవేటు ఎలక్ట్రికల్ వర్కర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పవర్ అల్తాఫ్ ఆధ్వర్యంలో ఎలక్ట్రీషియన్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అంజద్ బాష హాజరై మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ప్రైవేటు ఎలక్ట్రికల్ వర్కర్స్ అసోసియేషన్ అందిస్తున్న సేవలు ప్రశంసనీయమన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు అఫ్జల్ ఖాన్, పాలిటిక్స్ హఫీ జుల్ల, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ మియా, నాగేశ్వరరావు, చిట్టి, మల్లికార్జున శర్మ, మహబూబ్ షరీఫ్ వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

ఘనంగా శ్రీకృష్ణదేవరాయలు జయంతి

విశాలాంధ్ర-పులివెందుల టౌన్: పులివెందుల పట్టణంలోని బలిజ సంఘం కార్యా లయంలో శ్రీకృష్ణదేవరాయు జయంతి ఉత్సవాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు గూడూరు గురు ప్రసాద్ ఆధ్వర్యంలో సభ్యులందరూ కలిసి శ్రీకృష్ణ దేవ రాయల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరము అక్కడనుండి డప్పు వాయిద్యాలతో బాణా సంచా పేలుస్తూ పూలంగళ్ళ వద్ద ఉన్న శ్రీ కృష్ణ దేవరాయ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. సంఘం అధ్యక్షుడు గూడూరు గురు ప్రసాద్ మాట్లాడుతూ శ్రీకృష్ణదేవరాయల గురించి మాట్లాడాలంటే ఎంతో ఉందన్నారు. ఎన్నో దేవాలయాల నిర్మాణాలు చేసి ఘన కీర్తి పొందారన్నారు. రాయలసీమకు రతనాల సీమగా ఆయన వల్లే పేరు వచ్చిందన్నారు. ఆయనను ప్రతి ఒక్కరు స్మరించు కోవాలన్నారు. సుపరిపాలన అందించడం లోనూ, దాన ధర్మాలు చేయడంలోనూ ఆయనకు సాటి ఎవరూ లేరన్నారు. కార్యక్రమంలో బలిజ సంఘము నాయకులు ఆంజనే యులు , బొట్టు బాలయ్య, యేర్వ వెంకటసుబ్బయ్య, సర్వేశ్వరుడు, బాబు, పెద్ద వీరయ్య, సుబ్బరాయుడు, హరి, నక్క విజయ్, శేఖరు తదితరులు పాల్గొన్నారు.

సబ్‌ప్లాన్ పొడిగింపు హర్షణీయం

విశాలాంధ్ర-పులివెందుల: ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ పదేళ్లు పొడిగిస్తూ ఆర్డినెన్స్ జరిచేయడం హర్షణీయమని డిస్ట్రిక్ విజిలెన్సు మానిటరింగ్ కమిటీ సభ్యులు పైడిపల్లి కిశోర్ కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళిత గిరిజన సంక్షేమ అభివృద్ధి కోసం 2013 జనవరి 23న ఈ చట్టం అమలులోకి వచ్చిందదన్నారు. అప్పటి నుంచి నేటి వరకు ఈ సబ్ ప్లాన్ ను కొనసాగిస్తూనే ఉన్నారని తెలిపారు. జనవరి 23 నాటికి వీటి కాల పరిమితి ముగియగా మళ్లీ ఈ సబ్‌ప్లాన్‌ను మరో పదేళ్ల పాటు పొడిగిస్తూ జగన్ తీసుకున్న నిర్ణయం పట్ల దళిత గిరిజనులల ఆనందోత్సాహాలు వెల్లివిరుస్తున్నాయన్నారు. చారిత్రక నిర్ణయం తీసుకున్న సీఎం జగన్‌ను దళితులు ఎప్పటికీ మరువలేరని తెలిపారు.

పది పరీక్షలో వందశాతం ఉత్తీర్ణత సాధించాలి

విశాలాంధ్ర-ముద్దనూరు : రానున్న పది పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాదిం చేలా ప్రధానోపాధ్యా యులు, ఉపాధ్యాయులు చర్యలు తీసుకుని విద్యార్థులను తీర్చిదిద్దాలని జిల్లా సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారి డాక్టర్ ప్రభాకర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న మన బడి నాడు నేడు పనులను శుక్రవారం డాక్టర్ ప్రభాకర్ రెడ్డి, సమగ్ర శిక్ష ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చంద్రశేఖర్ తో కలిసి పరిశీలించారు. అనంతరం జగనన్న గోరుముద్దను తనిఖీ చేసి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అనంతరం స్టేషన్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థులతో ముచ్చటించారు. మౌలిక వసతులు,తరగతి గదులు,మరుగుదొడ్లు పరిశీలించారు. కార్యక్రమంలో ఎంఇఒ విజయ భాస్కర్ రెడ్డి,ప్రధానోపాధ్యాయులు సుధాకర్, ఉపాధ్యాయులు, సిఆర్పి తిరుపతయ్య పాల్గొన్నారు.

మళ్లీ సీఎం జగన్ కావాలని ప్రార్థనలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : రాష్ట్రంలో ఒక మంచి ముఖ్యమంత్రి పరిపాలన ఉందని రాష్ట్రంలో మళ్లీ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయి ప్రజలకు మరింత సేవలు అందించాలని వైసిపి సీనియర్ నాయకులు సుభాన్ భాషా, 35వ డివిజన్ కార్పొరేటర్ షంషీర్, 34 డివిజన్ ఇంచార్జ్ అలీ అక్బర్, 33 వ డివిజన్ ఇంచార్జి గౌస్ బాషా (చాక్లెట్)శుక్రవారం ఢిల్లీలోని హజరత్ నిజాముద్దీన్ దర్గాలో ప్రత్యేక ప్రార్థన చేశారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రజలు సంతోషంగా ఉండాలంటే మళ్లీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలన కావాలని ప్రత్యేక ప్రార్థనలు చేసామన్నారు. అలాగే ఎంపీ అవినాష్ రెడ్డి మళ్ళీ ఎంపి గా అత్యధిక మెజారిటీ తో గెలిచి కేంద్ర మంత్రిగా ఎదగాలని ప్రార్థించమన్నారు. డిప్యూటీ సీఎం అంజాద్ భాష మళ్లీ డిప్యూటీ సీఎం కావాలని కడప ప్రజలకు మరింత సేవలు అందించి సుఖ సంతోషాలు ఉండాలని కోరారు. మీరు సురేష్ బాబు త్వరగా కోలుకొని ప్రజలందరికీ మంచి పరిపాలన అందించి రాబోయే రోజుల్లో మరిన్ని పదవులు పొందాలని ప్రార్థనలు చేశారు. కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి మళ్లీ ఎమ్మెల్యేగా గెలిచి మంత్రి పదవి అధిరోహించాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. భవిష్యత్తులో రాష్ట్రం బంగారం అయ్యేందుకు ముఖ్యమంత్రి జగన్ కే సాధ్యమన్నారు.

ఏఐఎస్ఎఫ్ మహాసభల కరపత్రాలు ఆవిష్కరణ

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ప్రొద్దుటూరులో జరుగు 18వ ఏఐఎస్ఎఫ్ జిల్లా మహాసభలకు సంబందించిన కరపత్రాలను శుక్రవారం స్థానిక ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి వలరాజు మాట్లాడుతూ విద్యారంగ సమస్యలను ఎత్తి చూపుతూ భవిష్యత్ పోరాటాలకు జిల్లా మహాసభలు వేదిక కాబోతున్నాయని ఉద్ఘాటించారు. కడప ఉక్కు పరిశ్రమ నిర్మాణానికి నిధులు కేటాయించి వెంటనే పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ నియంతృత్వ ధోరణికి అడ్డుకట్ట వేయాల్సిన బాధ్యత విద్యార్థుల భుజస్కందాలపై ఉందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు అశోక్, ఎర్రగుంట్ల అధ్యక్ష కార్యదర్శులు చంద్ర, లీలాతో పాటు మస్తాన్ పాల్గొన్నారు.

నేటి నుంచి శ్రీవారి బ్రహ్మోత్సవాలు

విశాలాంధ్ర-పులివెందుల టౌన్: పట్టణంలో వెలసిన శ్రీపద్మావతి సమేత వెంకటరమణస్వామి ఆలయంలో శనివారం నుంచి బ్రహ్మోత్సవాలను నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏటా మాఘ మాసంలో శ్రీవారి బ్రహోత్సవాలను నిర్వహించ డం ఆనవాయితీ అన్నారు. భక్తులు ఈ బ్రహ్మోత్సవాలను తిలకించి దైవానుగ్రహం పొందాలని వారు కోరారు.

యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడిగా బండి సుమంత్ కుమార్

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : కడప జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా బండి సుమంత్ కుమార్ 1911 ఓట్ల ఆదిత్యంలో గెలిచారు. ఇండియన్ యూత్ కాంగ్రెస్ ఆదేశాల మేరకు ఏపీ యూత్ కాంగ్రెస్ ఎన్నికల లెక్కింపు ప్రక్రియ శుక్రవారం పూర్తయ్యాయి. సంబంధిత వివరాలు వెబ్సైట్లో పొందుపరిచా రు. గత రెండు నెలల నుంచి నిర్వహించిన ఎన్నికల్లో కడప జిల్లా అధ్యక్షుడిగా నలుగురు పోటీ చేశారు. శుక్రవారం ఓట్ల లెక్కింపు అనంతరం విజేతల పేర్లను ప్రకటించారు. అందులో కడప జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా బండి సుమంత్ కుమార్, ఉపాధ్యక్షుడిగా వెన్నపూస మధు రెడ్డి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సుమంత్ కుమార్ మాట్లాడుతూ 2024 ఎన్నికలే లక్ష్యంగా యూత్ కాంగ్రెస్ రెట్టింపు ఉత్సాహంతో యూత్ కాంగ్రెస్ లోని అన్ని నియోజకవర్గ అధ్యక్షులను జిల్లా నాయకులను కలుపుకొని పనిచేస్తామని తెలిపారు.

గృహప్రవేశ కార్యక్రమంలో సాయినాథ్ శర్మ

విశాలాంధ్ర- కడప కార్పొరేషన్ : సింగారెడ్డి వారి నూతన గృహప్రవేశ వేడుకలో తెలుగునాడు ప్రజాసేవ సమితి అధ్యక్షులు కాశిభట్ల సాయినాథ్ శర్మ. హాజరయ్యారు. శుక్రవారం కడప పట్టణంలోని ద్వారక నగర్ లో ఉన్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సింగారెడ్డి గోవర్ధన్ రెడ్డి ఆహ్వానం మేరకు నూతన గృహప్రవేశం సందర్భంగా హాజరైన కాశిభట్ల సాయినాథ్ శర్మ, గృహ యజమాని గోవర్ధన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్ రెడ్డి, మహేష్, హరి పాల్గొన్నారు.

యువగళం విజయవంతానికి పాదయాత్ర

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : నారా లోకేష్ నిర్వహిస్తున్నటువంటి యువగళం 400 రోజులు 4000 కిలోమీటర్లు పాదయాత్ర దిగ్విజయవంతం కావాలని ప్రజలతో మమేకమవుతూ ముందు సాగాలని అరాచక శక్తుల నుండి కాపాడాలని అలిపిరి నుండి పాదయాత్రగా వెళ్తూ కలియుగ ప్రత్యక్ష దైవమైనటువంటి శ్రీ వేంకటేశ్వరుని కృపాకటాక్షాలు కలగాలని కోరుకుంటూ ఈ కార్యక్రమంలో కడప పార్లమెంట్ ఆర్గనైజేషన్ సెక్రటరీ ఆదిలక్ష్మి, సిద్ధేశ్వర్ పాల్గొన్నారు.

సమన్వయంతో పనిచేస్తే అభివృద్ధి సాధ్యం

విశాలాంధ్ర- చెన్నూరు : గ్రామ వాలంటీర్లు సచివాలయ సిబ్బంది సమన్వ యంతో పని చేసినప్పుడు ప్రజా సమస్యల పరిష్కారం అవుతాయని, ప్రభుత్వం నుండి వచ్చినటువంటి సంక్షేమ పథకాలు వారికి అందుతాయని ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్ అన్నారు. చెన్నూరు టౌన్ లోని 1 వ సచివాలయం సిబ్బంది కి అలాగే గ్రామ వాలంటీర్లకు ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్ ఎంపీడీఓ సురేష్ బాబు అలాగే పంచాయతీ కార్యదర్శి రామసుబ్బారెడ్డి శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ వాలంటీర్లు ఇటు ప్రజలకు అటు ప్రభుత్వానికి ఒక వారధి లాగా సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నీ ప్రతి ఒక్క లబ్దిదారునికి చేరే విధంగా వారు చూడాల్సిన బాధ్యత ఎంతైనా ఉందన్నారు.

నీటిపారుదల ప్రాజెక్టుల పూర్తికి దశలవారి ఆందోళన

రైతు సంఘం జిల్లా సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర డిమాండ్

విశాలాంధ్ర-కడప రూరల్ : కడప జిల్లాలో పెండింగ్లో ఉన్న నీటిపారుదల ప్రాజెక్టులను పూర్తి చేసి ఆయకట్టు రైతులకు సాగునీరు అందించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర డిమాండ్ చేశారు. శుక్రవారం కడపలోని హెూచిమిన్ భవన్‌లో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు ఎంవి సుబ్బారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి హాజరైన సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర మాట్లాడుతూ జిల్లాలో ప్రాజెక్టులు పూర్తి అయ్యి వాటిలో నీరు నిల్వ ఉన్నప్పటికీ వాటిని పంట పొలాలకు ఉపయోగించుకోవడానికి వీలు లేదని అన్నారు. ప్రాజెక్టులకు సంబంధించిన పిల్ల కాలువలు నిర్మాణం పూర్తి చేస్తే వీటి ద్వారా పంట పొలాలకు నీరు అందుతుందని అన్నారు. సర్వరాయ సాగర్ వామికొండ ప్రాజెక్టులకు ఇప్పటివరకు పిల్ల కాలువలు పూర్తికాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నీటిపారుదల ప్రాజెక్టుల పెండింగ్ పనులను సత్వరం పూర్తిచేయాలని ఫిబ్రవరి మాసంలో ప్రాజెక్టుల పరిశీలన కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. జిల్లాలో రైతులు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని రైతులకు ఎరువులు, పురుగు మందులు, పంట కొనుగోలు, మొదలగు వివిధ రకాల పనుల కోసం ప్రవేశపెట్టిన రైతు భరోసా కేంద్రాల వల్ల రైతులకు ఎలాంటి ఉపయోగం లేదని అన్నారు. రైతులకు సంబంధించి పెండింగ్లో ఉన్న పెట్టుబడి రాయితీ పంటల బీమాను విడుదల చేసేందుకు అధికారులు తక్షణం చర్యలు తీసుకోవాలన్నారు. రైతులకు సబ్సిడీతో కూడిన యంత్రాలు యంత్ర పరికరాలు అందించాలని అన్నారు. రైతాంగ సమస్యల పరిష్కారం కోసం రాజీలేని ఉద్యమాలను నిర్మిస్తామన్నారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్మది ఈశ్వరయ్య, జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు ఎదురు సుబ్బారెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శులు శంకర్ రెడ్డి, జయన్న, జిల్లా కమిటీ సభ్యులు సుదర్శన్ రెడ్డి, గాలం సురేష్, మురళి తదితరులు పాల్గొన్నారు.

కార్మిక సమస్యలపై సమంశీల పోరాటాలకు సిద్ధం కావాలి: ఏఐటీయూసీ

విశాలాంధ్ర-కడప రూరల్ : కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వం లో ఉన్న సంస్థలను అమ్మడం,అసంఘటిత రంగంలో ఉన్న కార్మికుల హక్కులను హరిం చే విధంగా చట్టాలు చేస్తున్నాయని ఏఐటీయూసీ కడప జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్. నాగసుబ్బారెడ్డి, ఆరోపించారు. శుక్రవారం స్థానిక కడప నగరంలోని హెూచిమిన్ భవన్ యందు ఏఐటీయూసీ కడప నగర సమితి ముఖ్యమైన నాయకుల సమావేశం ఏఐటీయూసీ కడప నగర అధ్యక్షులు పిచ్చినేని సుబ్బారాయుడు అధ్యక్షత జరిగింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ కడప జిల్లా ప్రధాన కార్యదర్శి నాగసుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలలో స్కీంలలో పనిచేసే కార్మికులకు కనీస వేతనాలు సంవత్సరాల తరబడి అమలుకు నోచుకోకవడం నిర్లక్ష్యాన్ని ఎండగొడుతూ ఆందోళన కు సిద్ధం కావాలని వారు కార్మికులకు పిలుపునిచ్చారు. దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు సంస్థలకు ఇవ్వటానికి వ్యతిరేకంగా కార్మికుల షమరసిల పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ కడప జిల్లా డిప్యూటీ సెక్రటరీ కేసి బాదుల్లా, ఏఐటీయూసీ కడప నగర ప్రధాన కార్యదర్శి ఉద్దె.మద్దిలేటి. ఎఐటియుసి నగర నాయకులు, లింగన్న, తారక రామారావు, గంజికుంట నాగరాజు, నాగిరెడ్డి,శంకర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాల అభివృద్ధి కృషి చేయాలి

విశాలాంధ్ర - వల్లూరు : ఆదర్శ పాఠశాల అభివృద్ధికి ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయులు కృషి చేయాలని ఆదర్శ పాఠశాల డైరెక్టర్ వెంకటకృష్ణా రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో కడప జిల్లా అన్నమయ్య జిల్లాలోని ప్రిన్సిపల్స్ కి రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదర్శ పాఠశాల జాయింట్ డైరెక్టర్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ రాబోయే సంవత్సరంలో పదవ తరగతి ఇంటర్మీడియట్ ఫలితాల్లో 100శాతం ఉత్తీర్ణత తీసుకురావడానికి ప్రిన్సిపల్స్ , ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. అనంతరం విద్యార్థు లతో మాట్లాడి పాఠ్యాంశాలు అర్ధమవుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నా రు. రివ్యూ మీటింగ్‌కు కడప డిఈఓ దేవరాజు వల్లూరు ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ మూర్తి సురేష్ బాబు, ప్రిన్సిపల్ దిలీప్ కుమార్, ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ముస్లిం ఐక్య వేదిక రాష్ట్ర కార్యాలయం ప్రారంభం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : విజయ వాడ లో ముస్లిం ఐక్య వేదిక రాష్ట్ర కార్యాలయంను ముస్లిం ఐక్య వేదిక గౌరవాధ్యక్షులు సయ్యద్ సలావుద్దీన్, జియాల రెహమాన్‌లు ప్రారంభించా రు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముస్లిం సోదరులు సమస్యలు ముస్లిం ఐక్య వేదిక కార్యాలయం దృష్టికి తీసుకు వచ్చిన యెడల ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్ళి పరిష్కరించడం కోసం కృషి చేస్తుందని తెలిపారు. రాష్ట్ర కార్యాలయం ఏర్పాటు చేసుకోవడం సంతోషకరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం ఐక్య వేదిక నాయకులు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

యువగళం పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరు శుక్రవారం తెలుగు యువత జిల్లా అధికార ప్రతినిధి నేట్లపల్లి శివరామ్ స్వగృహం వద్ద తెదేపా కార్యకర్తలతో కలిసి యువగళం పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా శివరామ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నేతృత్వంలో రాష్టంలో రాజ్యాంగం విఫలమైందని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఆర్థిక సంక్షోభం దిశగా పోతుందని, ప్రజాస్వామ్యం కూని అయిందని, ప్రజల యొక్క దన, మాన,ప్రాణాలకు రక్షణ లేదని,వ్యవస్థలు, నిర్వీర్యం అయిపోయాయని విమర్శించారు. అధికార పార్టీ నాయకులందరూ అవినీతి అక్రమాల్లో మునిగిపోయారని వాపోయారు. యువగళం పాదయాత్ర చారిత్రాత్మక మైనదని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు నేట్లపల్లి శేఖర్,శివశంకర్,ఎస్ సి సెల్ మండల అధ్యక్షులు కొరిగేమ్ తిమ్మయ్య,రఘురామ్, సుబ్బారాయుడు,రామయ్య,రెడ్డేయ్య,తదితరులు పాల్గొన్నారు.

వాలంటీర్లకు ధరఖాస్తులు చేసుకోండి:ఎంపీడీఓ

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: బ్రహ్మంగారి మఠం మండల కేంద్రం పరిధిలోని సోమిరెడ్డిపల్లె పంచాయతీలోని సచివాలయం-1, సోమిరెడ్డిపల్లె-2లో ఖాలీగా ఉన్న వాలంటీర్లకు ఆసక్తిగల అభ్యర్థులు ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు చేసుకోవాలని మండల అభివృద్ధి అధికారి వెంగమునిరెడ్డి పేర్కొన్నారు. 18సంవత్సరాల వయస్సు పైబడి 35సంవత్సరాల వరకు కలిగి ఉండాలన్నారు. నేడు ధరఖాస్తుల పరిశీలన, 29, 30వ తేదీలలో ఇంటర్వ్యూలు, 31వ తేదిన నియామక పత్రాలు అందచేస్తాం అన్నారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

అన్నదాన పథకానికి రూ. 2.25లక్షల విరాళం

విశాలాంధ్ర- వేంపల్లె: చక్రాయ పేట మండలం గండిక్షేత్రం నిర్వ హించే నిత్య అన్న దాన పథకానికి దాతలు రూ.2,25, 580లు అందజేసిన ట్లు ఈవో ముకుందరెడ్డి, చైర్మన్ రాఘవేంద్ర ప్రసాద్‌లు తెలిపారు. వారు మాట్లాడుతూ వేంపల్లెకు చెందిన డాలర్ సుబ్బా రెడ్డి భార్య శారద దంపతులు రూ. 1,00,116/-లు అలాగే హైదరాబాద్‌కు చెందిన కోగటం రామచంద్రారెడ్డి సతీమణి వేదవతి దంపతులు రూ.50,116/-లు అదే విధంగా హైదరాబాద్‌కు చెందిన బి. రామకృష్ణా రెడ్డి సతీమణి రూ. 25,116/-లు అలాగే కడపకు చెందిన ఆర్. చంద్రమౌళి భార్య తులసమ్మ దంపతులు రూ. 25,116/-లు వేంపల్లె మండలం చింతలమడుగు గ్రామానికి చెందిన సింగారెడ్డి అరుణ్ కుమార్ రెడ్డి రూ.25,116/-లు కలిసి మొత్తం రూ.2,25,580లు శుక్రవారం గండిక్షేత్రంలో అందజేశారన్నారు. వీరికి ప్రధాన ఉప ప్రధాన అర్చకులు కేసరిస్వామి, రాజాస్వామి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్ధ ప్రసాదాలు అందజేశారు.

జంతువులపై మానవత్వంతో వ్యవహరించాలి

విశాలాంధ్ర - జమ్మలమడుగు : అన్ని జంతువుల పట్ల మానవత్వం, దయ మరియు కరుణతో గౌరవించేలా అవగాహన కలిగి ఉండాలని గూడెంచెర్వు పశువైద్యధికారి డా. జాన్ సుధాకర్ తెలిపారు. శుక్రవారం ఉదయం మండల పరిధిలోని గూడెం చెర్వు గ్రామంలోని కస్తూరిభాగాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థులకు జంతువుల పట్ల ఎలా వ్యవహరించేలో వివరించారు. ఈ సందర్భంగా డా. జాన్ సుధాకర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జనవరి 14 నుండి జనవరి 30 వరకు జంతు సంక్షేమ పక్షం జరుపుకుంటమని తమ దురాశల కోసం దుర్వినియోగం దోపిడీ చేయకూడదనేది మానవుల బాధ్యత అని తెలిపారు.ప్రస్తుత కాలంలో కూడా మనం జంతువులతో సహజీవనం చేయడం నేర్చుకోవడం చాలా ముఖ్యమని, జంతువులను మానవత్వంతో మరియు కరుణతో చూసేలా చూడటం మన నైతిక బాధ్యతని అన్నారు. జంతు సంరక్షణ పక్షోత్సవాలలో భాగంగా జంతు సంరక్షణ అంశం మీద విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్,సిబ్బంది,పశు వైద్య అధికారి మరియు వెల్ఫేర్ అసిస్టెంట్ తిరుపతి రెడ్డి పాల్గొన్నారు.

జగనన్న చేదోడు దరఖాస్తు గడువును పెంచాలి: సీపీఐ

విశాలాంధ్ర-కడప రూరల్ : జగనన్న చేదోడు పథకం కింద రజక నాయి బ్రాహ్మణ టైలర్లకు సంవత్సరానికి 10000 రూపాయలను ప్రభుత్వం అంది స్తుందని ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి మూడు రోజులు సమయం ఇవ్వడం చూస్తే అర్హులను ఈ పథకానికి దూరం చేయడమేనని సిపిఐ కమలాపురం నియోజకవర్గ సహాయ కార్యదర్శి కొమ్మది ఈశ్వరయ్య అన్నారు. మూడు రోజుల్లో కుల ఆదాయ లేబర్ సర్టిఫికెట్ మొదలుపత్రాలను ఎలా పొందుతారని ఆయన అన్నారు. ఇప్పటికే చాలామంది గడువు తక్కువగా ఇవ్వడం వల్ల ఈ పథకానికి అర్హత కోల్పోతున్నారని దరఖాస్తు చేసుకోవడానికి కనీసం 15 రోజులు సమయం ఇవ్వాలని దరఖాస్తు గడువును పెంచాలనిప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం మూడు రోజులు గడువు ఇస్తే అందులో ఒకరోజు రిపబ్లిక్ డే సెలవని మిగతా రెండు రోజుల్లో ఎలా దరఖాస్తు చేసుకుంటారు అని ప్రశ్నించారు. ఈ సమావేశంలో ఏరియా సహాయ కార్యదర్శి నాగేశ్వర రావు, మండల కార్యదర్శి పవన్, సహాయ కార్యదర్శి గంగరాజు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఉచిత దుస్తుల పంపిణీ

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : పోరుమామిళ్లలోని ఫౌండేషన్ ఫర్ చిల్డ్రన్ ఇన్ నీడ్ సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ గీత, తోమాస్ రెడ్డి చిత్తా దంపతులు బి.కోడూరు మండలం సగిలేరులోని డాక్టర్. బి.ఆర్. అంబేద్కర్ గురుకుల విద్యాలయంలో చదువుతున్న 434 మంది బాలురకు ఉచితంగా దుస్తులు పంపిణీ చేశారు. వీటిని సంస్థ ప్రతినిధులు జి. శ్రీకాంత్ రెడ్డి, ఎల్. ప్రసాద్‌రెడ్డిలు అందజేశారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ ఎఫ్.సి.ఎన్. సంస్థ ద్వారా గత 20 సంవత్సరాలుగా వైద్య, విద్యా, ఉపాధి కల్పనల ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు. వీటిలో భాగంగానే విద్యార్థులను ప్రోత్సహించాలని ఉద్దేశంతో దుస్తుల పంపిణీ కార్యక్రమం చేపట్టామన్నా రు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ నిరంజన్, వరప్రసాద్, అధ్యాపకుల సిబ్బంది, విద్యార్థులు పాల్గొని సంస్థ వ్యవస్థాపకులకు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రొద్దుటూరు పురపాలక సంఘం

ఆర్.ఓ.సి.నెం. 1882/2019-ఇ1 తేది: 17.01.2023

'ఇ' ప్రొక్యూర్‌మెంట్ షార్ట్ టెండరు నోటీసు నెం 218

టు220/2022-23/ఇ1, తేది:27.01.2023, 217/2022-23/ఇ1, తేది:17.01.2023 (రెండవ కాల్), తేది: 27.01.2023, 183,184 & 185/2022-23/ఇ1, తేది: 17.01.2023 (మూడవ కాల్),తేది: 27.01.2023 మరియు 203 & 204/2022-23/ఇ1,తేది:17.01.2023 (నాల్గవ కాల్) తేది: 27.01.2023

ప్రొద్దుటూరు పురపాలక సంఘం- గడప గడపకు మన ప్రభుత్వం పథకము నిధుల క్రింద రూ. 6.87 లక్షలతో 2 పనులు మరియు సాధారణ నిధుల క్రింద రూ.88.72లక్షలతో 7 పనులు వెరశి రూ. 95.59 లక్షలతో 09 పనులు చేపట్టుటకు అర్హులైన వారి నుండి టెండర్లు ఆన్‌లైన్‌లో పిలువడమైనది. షెడ్యూలు డౌన్‌లోడింగ్ ప్రారంభతేది: 28.01.2023 ఉ॥10.00 గంటల నుండి, షెడ్యూలు డౌన్‌లోడింగ్ ఆఖరు తేది: 04.02.2023 మ॥ 3.00 గంటల వరకు, షెడ్యూలు స్వీకరించుటకు ఆఖరు తేది: 04.02.2023 మ॥ 3.30 గంటల వరకు అర్హత ప్రమాణాలు, నియమ నిబంధనలు తదుపరి వివరములు కొరకు www.apeprocurement.gov.in నందు 'ఇ' ప్రొక్యూర్‌మెంట్ ప్లేస్‌లో పొందవచ్చును. కాంటాక్ట్ సెల్ నెం. 9849908181- మునిసిపల్ ఇంజనీర్, ప్రొద్దుటూరు మునిసిపాలిటీ ఆఫీసు ఫోన్ నెంబరు 08564-251047- ప్రొద్దుటూరు మునిసిపాలిటీ, ప్రొద్దుటూరు.

సం/- కమిషనరు, ప్రొద్దుటూరు పురపాలక సంఘం, ప్రొద్దుటూరు

విశాలాంధ్ర

అన్నమయ్య జిల్లా



ఎర్రచందనం పాత నేరస్తులకు కౌన్సెలింగ్

విశాలాంధ్ర -సుండుపల్లె : అన్నమయ్య జిల్లా సుండుపల్లె మండల పరిధిలోని పెదినేని కాల్వ పంచాయతీ బూడిదెట్టిపల్లిలో పాత ఎర్రచందనం ముద్దాయిలకు ఎస్ఐ రామకృష్ణ కౌన్సిలింగ్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండవసారి మళ్లీ కేసులు పెడితే పిడి యాక్ట్ తప్పదని జైలు కెల్లాల్సిందేనని తెలిపారు. ఎర్రచందనం అక్రమ రవాణా చేసినా నరికిన నేరస్థులకు సహకరించిన కేసులు నమోదయితా అని తెలిపారు. ఎర్రచందనం, జోలికి వెళ్తే కఠిన చర్యలు తప్పవన్నారు. అక్రమ ఎర్రచందనం రవాణాకు పాల్పడినవారికి సహకరించిన జైలు తప్పదన్నారు.. ఎర్రచందనం నరికి అడవుల్లో నాశనం చేయవద్దని ఎర్రచందనం జోలికి వెళ్లొద్దని తెలిపారు.

లోకేష్ పాదయాత్ర విజయవంతం కావాలని పూజాలు

విశాలాంధ్ర - సుండుపల్లె : అన్నమయ్య జిల్లా సుండుపల్లె మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తిమ్మసముద్రం విరాంజనేయ స్వామి గుడిలో ప్రతేక పూజలు నిర్వహించి నారా లోకేష్ పాదయాత్ర విజయవంతం కావాలని కోరుకుంటూ శ్రీ వీరాంజనేయ స్వామికి నూట ఒక్క టెంకాయలు కొట్టారు. అనంతరం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు శివకుమార్ నాయుడు, శివరాం నాయుడు, మోహన్ బాబునాయుడు, మస్తాన్, సురేష్ నాయుడు, హరి నాయుడు, నాయకులు కార్యకర్తలు అభిమానులు పాదయాత్రకు సంఘీభావం తెలిపేందుకు వెల్లినట్లు తెలిపారు.

నవ్యాంధ్ర కాపు సంఘం ఎంపిక

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : మండలంలో నూతనంగా నవ్యాంధ్ర కాపు (బలిజ) సంఘం ఎంపిక చేసినట్లు వ్యవస్థాపకుడు కె.వెంకటేశ్వర్లు సహా వ్యవస్థాపకుడు కడియాల వెంకట సూర్యప్రసాద్‌లు ఓ ప్రకటనలో తెలిపారు. శుక్రవారం మండలంలోని బలిజ కులస్తులు అంతా కలిసి సంఘాన్ని ఏర్పాటు చేశామని అందులో అధ్యక్షులుగా నగుబోతు భాస్కర్, గౌరవాధ్యక్షులుగా శంకర్ ప్రసాద్, మచ్చా రెడ్డెన్న, కాలువ సుబ్బరాయుడు ఉపాధ్యక్షులుగా కావలి ఆంజనేయులు, రాజబాబు, శ్రీనివాసులు, గంగిశెట్టి, రాజా, డీలర్ రెడ్డయ్య, డీలర్ ప్రసాదులు ఎంపిక కాగా ప్రధాన కార్యదర్శి యనమల విశ్వనాథ, సహాయ కార్యదర్శి కే ఆంజనేయులు, ఆర్థిక కార్యదర్శిగా గంట వెంకటకృష్ణ, ఆర్గనైజింగ్ సెక్రటరీగా గోవిందు శ్రీకాంత్ సేవా కన్వీనర్ గా పకీరయ్య, సెక్రటరీలు చిన్న కొండు భాస్కర్, ఆవుల ఆంజనేయులు, మచ్చ జయరాం, నంది బాబు ,మీడియా కన్వీనర్లుగా పి.ధనుంజయ, జి. సురేష్, జాయింట్ సెక్రటరీలు శివశంకర్, కోనంపేట భాస్కర్, కస్తూ రాజు గారి పల్లి మధుసూదన్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ ప్రకటనలో తెలిపారు.అనంతరం వారందరూ కలిసి ప్రమాణం చేస్తూ తమకు అప్పగించిన బాధ్యతలను తమ వంతుగా భావించి సంఘానికి న్యాయం చేస్తామని వారు తెలిపారు.

నేడు మండల సమావేశం

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లె : నేడు ఎంపీడీవో సభా భవనంలో ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి అధ్యక్షతన మండల సమావేశాన్ని నిర్వహించనున్నట్లు ఎంపీడీవో వెంకటరామిరెడ్డి శుక్రవారం తెలియజేశారు. ఈ సమావేశానికి రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి, ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరవుతారని తెలియజేశారు. మండలంలోని సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు వివిధ శాఖలకు చెందిన మండల స్థాయి అధికారులు తప్పక హాజరుకావాలని ఎంపీడీవో సూచించారు.

పాదయాత్రను జయప్రదం చెయ్యండి

విశాలాంధ్ర-గాలివీడు: ఈనెల 29 వ తేదీన గాలివీడు నుండి ఇడుపుల పాయ వరకు 2 రోజుల పాటూ సాగే పాదయాత్రను జయప్రదం చెయ్యాలని ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి వెంకటశివారెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం పాత్రికేయులతో మాట్లాడు తూ జనవరి 29 వ తేదీ ఆదివారం వెలిగల్లు జలాశయం వద్ద వైస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి పాదయాత్ర ను ప్రారంభించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ పాదయాత్ర గాలివీడు నుండి నూలివీడు,తలముడిపి, చక్రాయపేట గండి క్షేత్రం మీదుగా 30 వ తేదీ సోమవారం ఇడుపులపాయకు చేరుకుని వైస్సార్ ఘాట్ వద్ద నివాళులర్పించనున్నట్లు తెలిపారు.వెలిగల్లు జలాశయం నిర్మాణంతో సాగునీరు, త్రాగునీరు అందించిన అపర భగీరథుడు వైస్సార్ ను స్మరించుకుంటూ ఈ పాదయాత్రను చేస్తున్నట్లు స్పష్టం చేశారు.

రైళ్ళ సమస్యలను త్వరలో పరిష్కరిస్తాం : డిఆర్ఎం

విశాలాంధ్ర-నందలూరు :: రాజంపేట యువ నాయకుడు మేడా విజయ శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నందలూరు ఐకెపిఎస్ నాయకులు నందలూరు రైల్వే సమస్యల పైన చలో గుంతకల్ కార్యక్రమం లో భాగంగా డిఆర్ఎంను శుక్రవారం కలవడం జరిగింది. ఈ సందర్భంగా విజయశేఖర్ రెడ్డి మాట్లాడుతూ నందలూరు, రాజంపేట లో ఉన్న రైల్ సమస్యలు డిఆర్ఎం దృష్టికి తీసుకుని వెళ్ళగా అయన వాటిపై సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. వీలైనంత త్వరగా రైళ్ళ సమస్యలు తీరుస్తానని హామీ యిచ్చినట్లు తెలిపారు.

యువగళంలో పాల్గొన్న రాముడు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు ప్రతిష్టాత్మకంగా కుప్పం నుండి ఇచ్చాపురం వరకు చేపట్టి చేపట్టిన యువగలం పాదయాత్ర శుక్రవారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు మండపల్లి రాంప్రసాద్, రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి గంట నరహరి పాల్గొన్నారు.

అన్నమయ్య జిల్లా పోలీస్ లాస్ట్ మొబైల్ ట్రేసింగ్ సిస్టమ్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: ప్రస్తుత సమాజంలో సెల్ ఫోన్ అనేది ప్రజల జీవన విధానం లో ఒక ముఖ్యమైన భాగం గా మారినది, ప్రతి ఒక్కరూ స్మార్ట్ ఫోన్ లలో తమ విలువైన సమాచారాన్ని దాచుకొంటున్నారు. అందువలన ప్రస్తుతం ప్రజలు అధిక ధరలు పెట్టి స్మార్ట్ ఫోన్ లు కొనుక్కుంటున్నారు. అటువంటి సెల్ ఫోన్ పోయినా లేకా దొంగలించబడిన సదరు వ్యక్తులు తమ విలువైన సమాచారాన్ని కోల్పోయి ఇబ్బంది పడుతున్నారు. ప్రజల యొక్క సమస్యను గమనించిన అన్నమయ్య జిల్లా పోలీసులు "లాస్ట్ మొబైల్ ట్రేసింగ్ సిస్టం" ను ప్రారంభించినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. అన్నమయ్య జిల్లా లోని ప్రజలు ఎవరైనా తమ మొబైల్ ఫోన్ దొంగలించబడినా లేదా ఎక్కడైనా పోగొట్టుకున్నా, అన్నమయ్య జిల్లా పోలీసులు రూపొందించిన "లాస్ట్ మొబైల్ ట్రేసింగ్ సిస్టం వెబ్ లింక్‌లో ఫిర్యాదు చేయవచ్చు లేదా 8688830012 నెంబర్ కు వాట్సాపం ద్వారా హాయ్ అని మెసేజ్ చేయవచ్చు. ఫిర్యాదు అందిన వెంటనే అన్నమయ్య జిల్లా లాస్ట్ మొబైల్ ట్రేసింగ్ టీం సభ్యులు ఫిర్యాదుదారునితో సంప్రదించి వివరాలు సేకరించి, పోయిన సెల్ ఫోన్ ను వెతికి అప్పగిస్తారు. ప్రజల అవసరార్థం రూపొందించిన ఈ అవకాశాన్ని దుర్వినియోగం చేయవద్దు, సరదాగా లేదా ఆకతాయితనంగా మాత్రం ఫిర్యాదు పంపవద్దు. అట్లు చేసిన యెడల మీ పైన చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని ఎస్పీ హెచ్చరించారు.

మిట్స్ విద్యార్థులకు ఇంటర్‌షిప్

విశాలాంధ్ర- మదనపల్లి: మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్, మదనపల్లె (మిట్స్) కళాశాల నందు బి.టెక్ మూడవ సంవత్సరము చదువుతున్న విద్యార్థులు ఇంటెర్న్‌షిప్ కు వెళ్లారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ తెలిపారు. తమిళనాడు రాష్ట్రము లోని సేలం లో ఉన్న శక్తి ఆటోమాటివ్ ఇండస్ట్రీస్ లో నెల రోజుల పాటు ఇంటెర్న్‌షిప్ లభించిందని, అందులో మెకానికల్ విభాగము నుంచి 10 మంది, ఈ.సి.ఈ విద్యార్థులు ఇద్దరు చెప్పున 12 మంది ఈ ఇంటెర్న్‌షిప్ లో పాల్గొన్నట్లు ఆయన అన్నారు. నెల రోజుల పాటు కంప్యూటర్ కంట్రోల్డ్ మెషిన్ పై పని చేసినందుకు గాను ఒక్కొక్కరికి 7500 రూపాయలు ను అందజేసినట్లు, వీరికి ప్రశంస పత్రము కూడా అందజెసినట్లు ఆయన అన్నారు. ఈ విద్యార్థుల యొక్క మెరిట్ ఆధారంగా ఈ ఇంటెర్న్‌షిప్ లు అందజేసినట్లు ఆయన అన్నారు. జి హేమ నటేష్, హరి బాబు, జనార్దన్ రెడ్డి, లక్ష్మీ నరసింహ, అయాజ్, తరుణ్, సాయి కిరణ్, నాగేంద్ర, గణేష్, అనీఫ్ తదితరులు ఈ ఇంటెర్న్‌షిప్ లో పాల్గొన్నట్లు ఆయన అన్నారు. ఇంటెర్న్‌షిప్ పూర్తి చేసిన ఈ విద్యార్థులను కళాశాల కరెస్పాండంట్ డాక్టర్ యెన్. విజయ భాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్, విభాగాధిపతి డాక్టర్ ముప్పా లక్ష్మణ రావు, డాక్టర్ రాజశేఖరన్ అధ్యాపకులు మరియు విద్యార్థులు అభినందనలు తెలిపారు.

ఢిల్లీ పబ్లిక్ స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి: ఎన్ఎస్‌యుఐ

విశాలాంధ్ర-మదనపల్లి: అనుమతి లేకుండా సీబీఎస్ఈ సిలబస్ పేరుతో నడిపిస్తున్న ఢిల్లీ పబ్లిక్ స్కూల్ యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలి అని శుక్రవారం మదనపల్లి జిల్లా విద్యా శాఖ అధికారి కార్యాలయం ఎదుట ఎన్.ఎస్.యూ.ఐ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మద్దెల.అమృత్ తేజ,రాజంపేట పార్లిమెంట్ అధ్యక్షులు సంపత్ కుమార్ మాట్లాడుతూ స్కూల్ నడుపుతున్న భవణం నూట పది సంవ్సరాలకు పైబడి ఉంది. అంతే కాకుండా ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం ఎనిమిది వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉండాలి కానీ అంత విస్తీర్ణం లేదు.ఈ విషం పై ఎన్.ఎస్.యూ.ఐ డీఈఓ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది,డీఈఓ మదనపల్లిలో స్థానికంగా ఉన్న డివైఇఓకి ఫిర్యాదును బదిలిచేయడం జరిగింది.అనంతరం విచారణ నిమిత్తం మేము మా ఫిర్యాదు పై అనేకమార్లు డీవైఈఓని సంప్రదించాలి అని ప్రయత్నించడం జరిగింది కానీ ఆయన మాకు స్పందించలేదన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి స్థానిక ఎంఈఓ,డీవైఈఓ పై చర్యలు తీసుకొని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ పై డీఈఓ గారే స్వయంగా విచారణ చేపట్టి నిజానిజాలు భహిర్గతం చేయాలి అని డిమాండ్ చేశారు.

శరవేగంగా జరుగుతున్న సుందరీకరణ పనులు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : మేజర్ గ్రామపంచాయతీ కోడూరు టౌన్‌లో సుందరీకరణ పనులు సర్పంచ్ బుడిగి శివయ్య, ఉపసర్పంచ్ తోట శివసాయి, పంచాయితీ సెక్రటరీ కె రామ సుబ్బారెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ నౌషాద్‌ల ఆధ్వ ర్యంలో శరవేగంగా పనులు జరుగుతున్నాయి.జాతీయ రహదారికి మధ్యలో ఉన్న డివైడర్ ఇరువైపులా, మధ్యలో ఉన్న పనికిరాని రాళ్ళు,మట్టి,చెత్త చెదారాన్ని ట్రాక్టర్లు ద్వారా తొలగిస్తున్నారు.మరో పక్క చదును చేసుకుంటూ,కాలుష్య రహిత మొక్కలను నాటడానికి ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు.టౌన్ లోని డివైడర్ వెంబడి రూపురేఖలు మారి పోనున్నాయి. ఆహ్లాదవాతావరణాన్ని కల్పించనున్నారు.

రాజ్యాధికారమే కాపు బలిజల లక్ష్యం

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : రాజ్యాధికారమే కాపు బలిజల ఏకైక లక్ష్యం అని ఉమ్మడి కడప జిల్లా కాపునాడు ఉపాధ్యక్షులు పంద్రా నాగేంద్ర పేర్కొన్నారు. శుక్రవారం శ్రీకృష్ణదేవరాయలు 552వ జయంతి సందర్భంగా శివాలయం సమీపంలోని శ్రీకృష్ణదేవరాయుల కాంస్య విగ్రహానికి పాలాభిషేకం చేసి గజమాలవేసి నివాళులు అర్పించి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా కాపు నాయకులు మాట్లాడుతూ ఐకమత్యంతో కాపులు అనుకున్నది సాధించవచ్చున్నారు. కాపుల కులం చాలా గొప్పది అన్నారు. నాయకులు కాపులను రాజకీయంగా ఓట్ల కోసం కరివేపాకుల వాడుకుని వదిలేస్తున్నారని ఈ విషయాన్ని గుర్తించుకోవాలన్నారు. 2024 లో రాజ్యాధికారమే లక్ష్యంగా కాపులు పనిచేసి సాధిద్దామని పిలుపునిచ్చారు. కాపు నాయకులు తోట శివసాయి, నంద బాలసుబ్రమణ్యం, సోడిశెట్టి భాస్కర్, పోకల సుబ్బరాయుడు, చింతకాయల మణి, తిమ్మిశెట్టిపల్లి మణి, పగడాల మణి, పోకల మణి, శ్రీకారం శివయ్య, సవరం సాయినాథ్, శ్రీకారం ప్రకాష్, నార్జాల హేమరాజ్, పోతురాజు నవీన్, చెన్నం శెట్టి చలపతి (సిసి), తాతంశెట్టి నాగేంద్ర, గ్రంధి బాలసుబ్రమణ్యం, పగడాల వెంకటేష్, ముత్యాల కిషోర్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

అటవీశాఖ అధికారుల నుంచి ప్రశంసాపత్రం అందుకున్న బాబ్జన్

విశాలాంధ్ర- రాయచోటిటౌన్: రాయచోటి పట్టణానికి చెందిన షేక్ బబ్జాన్ గణతంత్ర దినోత్సవ సందర్భంగా అటవీ శాఖ అధికారుల నుం చి ప్రశంసా పత్రం అందుకున్నట్లు తెలిపారు. ఆయన మాట్లాడుతూ వన్యప్రాణు లను రక్షించి అడుగులలో సురక్షితంగా వదిలే క్రమంలో అటవీశాఖ అధికారు లు నన్ను గుర్తించి, ప్రశంసా పత్రం అందజేయడం ఆనందంగా ఉందన్నారు. ఇలాంటి మంచి కార్యక్రమాలు మరింత ఉత్సాహంతో చేస్తానన్నారు. అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ప్రభుత్వాసుపత్రి సిబ్బందికి ఉత్తమ సేవ పురస్కారం

విశాలాంధ్ర- రాయచోటిటౌన్: అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటి పట్టణలోని వేరే ఆసుపత్రి నందు పనిచేస్తున్న వైద్యురాలు జీనత్ బేగం, స్టాఫ్ నర్స్ చంద్రకళ ఉత్తమ సేవ పురస్కారం పొందారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా కలెక్టర్ గిరీష, డి సి హెచ్ ఎస్ చంద్రశేఖర్ చేతుల మీదుగా ఉత్తమ సేవ పురస్కారం అందుకోవడం ఆనందంగా ఉందన్నారు. డిసిహెచ్ఎస్, ఆసుపత్రి సూపరిండెంట్ చంద్రశేఖర్ వారిని అభినందించారు.

సివిల్ సప్లై హమాలీలకు పెంచిన కూలి రేట్లు అమలు చేయాలి

చెవిలో పూలు పెట్టుకొని ఏఐటీయూసీ వినూత్నంగా నిరసన

విశాలాంధ్ర- మదనపల్లి: రాష్ట్ర వ్యాపితంగా పౌర సరఫరాల గోదాముల్లో లోడింగ్ అన్‌లోడింగ్ చేస్తున్న సివిల్ సప్లై హమాలీలకు పెంచిన కూలి రేట్లను తక్షణమే అమలు చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, మదనపల్లి పట్టణ కార్యదర్శి దేవ డిమాండ్ చేశారు. సివిల్ సప్లై హమాలీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సమితి పిలుపు మేరకు శుక్రవారం మదనపల్లి సివిల్ సప్లై పాయింట్ వద్ద ఏఐటీయూసీ ఆధ్వర్యంలో చెవిలో పూలు పెట్టుకొని వినూత్నంగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2021 డిసెంబర్ నాటికే అగ్రిమెంట్ అయిపోయిందని, కొత్తగా కూలి రేట్లను పెంచి అగ్రిమెంట్ చేయాలని కోరుతూ ఆందోళనలు చేసిన ఫలితంగా 2022 సెప్టెంబర్ మాసంలో మూడు రూపాయలు కూలి రేట్లను పెంచి అగ్రిమెంట్ చేశారని చేసిన అగ్రిమెంట్ ప్రకారం పెంచిన కూలి రేట్లను అమలు చేయడంలో ప్రభుత్వం అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వారు ఆరోపించారు. మదనపల్లి సివిల్ సప్లై గోదాముల్లో రంధ్రాలు పడి ఎలుకలు, ఉడతలు వచ్చి బియ్యం సంచులకు రంధ్రాలు పెడుతున్నాయి. అధికారులకు తెలియజేసినా పట్టించుకోలేదన్నారు. సివిల్ సప్లై హమాలీలను నాలుగవ తరగతి ఉద్యోగులు గా గుర్తించాలని , పెంచిన అరియర్స్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వీరాంజనేయులు, నర్సింహు లు, అయూబ్,రఫి, మధు, కుమార్,భక్షూ, దిలీప్, ఆనంద్, జగదీష్ పాల్గొన్నారు.

పాదయాత్రకు తరలి వెల్లిన తెలుగు తమ్ముళ్లు

విశాలాంధ్ర- రామసముద్రం: తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ శుక్రవారం కుప్పం నుండి చేపట్టిన యువగలం పాదయాత్ర కు రామ సముద్రం మండలం నుండి పెద్ద ఎత్తున తెలుగు తమ్ముళ్లు తరలి వెళ్లారు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల నుండి యువకులం పాదయాత్రకు తరలి వెళ్లారు. మండల పార్టీ అధ్యక్షుడు విజయ్ కుమార్ గౌడ్ శ్రీనివాస్ గౌడ్ అరవింద్ గౌడ్ కృష్ణంరాజు యాదవ్ శివశంకర్ మండల తెలుగు యువత అధ్యక్షుడు ప్రశాంత్ రెడ్డి డాక్టర్ శివ రాజేష్ బీసీ సెల్ వెంకటరమణ పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు తరలి వెళ్లారు. అంతకుముందే యువ గళంపాదయాత్ర విజయవంతం కావాలంటూ ఆలయాలలో పూజలు చేశారు.

రాజంపేట నేతలు హైదరాబాద్‌లో ఆత్మీయ సమావేశం

విశాలాంధ్ర -సుండుపల్లె : అన్నమయ్య జిల్లా సుండుపల్లె రాజంపేట వైస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు కడప అన్నమయ్య ఉమ్మడిజిల్లాల జడ్పీ ఛైర్మన్ ఆకేపాటి అమరనాథరెడ్డి, రాజంపేట నియోజకవర్గ వైసీపీ నేతలు గాలివీటి విజయసాగర్ రెడ్డి,(మదన్ రెడ్డి), యర్రపురెడ్డి అజయ్ రెడ్డి, ఆకేపాటి మురళీ రెడ్డి, వీరబల్లే ఎంపీపీ, గాలివీటి విజయభాస్కర్ రెడ్డి, రాజేంద్రనాథరెడ్డి, ఆకేపాటి అనిల్ రెడ్డి, హైదరాబాద్‌లోని స్వగృహంలో భేటీ అయి రాజంపేట నియోజకవర్గంలోని మండలాల్లో జరుగుతున్న పరిస్థితులపై సుధీర్ఘంగా చర్చిచినట్లు తెలిపారు. పార్టీ పెట్టి నప్పటి నుండి పార్టీ కోసం కష్టపడిన నాయకులను కార్యకర్తలను విస్మరించారని కార్యకర్తలు పార్టీకి మూలస్థంబాలు అని అందరిని కలుపుకొని పార్టీ పటిష్టటకు ప్రతివక్కరు కృషి చేయాలని అన్నారు.

వేమన పద్య పోటీలు ఉపయోగం

విశాలాంధ్ర- పీలేరు: రెడ్డి వెల్ ఫేర్ సేవాసమితి అధ్యక్షులు స్వరూప్ కుమార్ రెడ్డి (ఎల్.ఐ.సీ) కార్యదర్శి విజయ భాస్కర్ రెడ్డి,(సీ.ఎస్.ఆర్ యాజమాన్యులు), ట్రెజర్ సురేద్రనాథ్రెడ్డి (డిష్) పీలేరు వారి ఆధ్వర్యంలో విశ్రాంత గురుకుల ప్రధానోపాధ్యాయులు సుధాకర్ రెడ్డి ఆర్గనాజర్ గా స్థానిక ఆర్యవైశ్య కళ్యాణమండపమునందు వేమన జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని ప్రభుత్వ, గురుకుల , ప్రయివేట్ పాఠశాలల విద్యార్థులకు వేమన పద్యపోటీలు నిర్వహించారు. అధ్యక్షులు విద్యార్థుల్లో నీతి నైపుణ్యాలను పెంపొందించుటకు వేమన పద్య పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. దాదాపు ఇరవై పాఠశాలల నుండి పాఠశాలకు ఇద్దరు చొప్పున 40మంది విద్యార్థులు ఒక్కొక్కరు ఎనిమిది పద్యాలను పాడి వినిపించారు. న్యాయనిర్ణేతలు గా సీ.ఆర్.పీ జలనూరి మురళీధర్ రాజు,మరియు శ్రీమేధ జూనియర్ కళాశాల తెలుగు అధ్యాపకుడు వెంకట రత్నం, మెయిన్ ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు భాస్కర్ వ్యవహరించారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు జ్ఞాపికలను, ప్రోత్సాహక, ప్రశంసా పత్రాలను అందచేశారు. న్యాయ నిర్ణేతలకు శాలువతో సన్మానించారు. మిగిలిన విద్యార్థులకు రాత పాక్స్ ను అందించారు.

30ఏళ్ల సమస్య సీపీఐ జోక్యంతో పరిష్కారం

విశాలాంధ్ర- చిట్వేలి : అన్నమయ్య జిల్లా చిట్వేల్ మండలం కంసముద్రం పంచాయతీ బాలాజీ నగర్ గ్రామం పక్కన గత 30 సంవత్సరాలు నుండి ఆ భూమి పెండింగ్ లో ఉన్నది. ఆ గ్రామం పక్కనే ఉండే అగ్రవర్ణ నాయకులు జెసిపిలు పెట్టి చదును చేస్తుండడంతో విషయము తెలుసుకున్న రైల్వే కోడూరు నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య, చిట్వేల్ మండల కార్యదర్శి తిప్పన ప్రసాద్‌లు వారు మాట్లాడుతూ చిట్వేల్ మండలంలో కంపసముద్రం పంచాయతీ బాలాజీ నగర్ దళితవాడలో దాదాపు 30 సంవత్సరాల నుండి పెండింగులలో ఉన్న భూమిని చిట్వేల్ మండల తాసిల్దార్ స్పందించి వెంటనే ఆర్ఐని మండల సర్వేయర్‌ను సచివాలయ సర్వేయర్‌ను విఆర్వోను పంపించి రెవెన్యూ వారు సిపిఐ నాయకులు బాలాజీ నగర్ గ్రామము పక్కనే సమస్య ఉన్న భూములోకి పోయి 1. ఎకరా 66 సెంట్లు భూమి సమస్య ఇరువర్గాల వారికి సద్దిచెప్పి వారి భూములను కేటాయించడం జరిగినది. ఈ సమస్యను పరిష్కరించిన చిట్వేలు మండల రెవెన్యూ వారికి సిపిఐ ఆధ్వర్యంలో ధన్యవాదాలు తెలిపారు.

శ్రీకృష్ణదేవరాయల జయంతి సందర్భంగా భారీ ర్యాలీ

విశాలాంధ్ర-పీలేరు : శుక్రవారం శ్రీకృష్ణదేవరాయలు జయంతి సందర్భంగా పీలేరు పట్టణ పురవీధుల్లో బలిజ కుల వేదిక ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ సందర్భంగా బలిజిల ఐక్యత వర్ధిల్లాలి, జై శ్రీకృష్ణదేవరాయ అని నినాదాలు ఇచ్చారు. అనంతరం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో తాహసిల్దార్ కు, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో కు పట్టణంలోని యల్లమంద క్రాస్ లో శ్రీకృష్ణదేవరాయల విగ్రహం ఏర్పాటు చేయాలని వినతి పత్రం సమర్పించారు. వారు మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వాలు కూడా శ్రీకృష్ణదేవరాయలను ఆదర్శంగా తీసుకుని పరిపాలించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో డివి రమణ అలియాస్ పెద్దోడు, ఎల్లమంద క్రాస్ సుధాకర్ రాయల్, వంగిమల్ల రామచంద్ర, పోతం శెట్టి రమేష్, రొమాంటిక్ హెూటల్ యజమానులు వినోద్, శివ, బాలిశెట్టి మనోహర్, ఎలక్ట్రీషియన్ శీనా, ఎస్.వెంకటాచలపతి, రాము ఆర్ట్స్, ప్రసాద్, పణీ, మునిబాబు, మణి, పవన్, రాజన్న, రాజు, సురేంద్ర, వగల్ల నాగరాజ పాల్గొన్నారు.

వాహనదారులు ట్రాఫిక్ నియామలు పాటించాలి

విశాలాంధ్ర- పీలేరు : వాహనదారులు ట్రాఫిక్ నియామలు పాటించాలని అసిస్టెంట్ మోటార్ వెహిక ల్ ఇన్స్పెక్టర్ విజయ కుమారి తెలిపారు.రోడ్డు భద్రతా వారోత్సవములు సందర్భంగా ఈ నెల 27 తేది నుండి ఫిబ్రవరి 2 వ తారీఖువరకు పీలేరు డిపోలో జరుగుతుందని తెలిపారు.దీనిలో భాగంగా విజయకుమారి అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇనస్పెక్టర్ పీలేరు డిపో లో విచ్చేసి డ్రైవర్ మరియు మెయింటెనెన్స్ సిబ్బందిని ఉద్దేశించిన స్టీరింగ్ బ్రేకులు మంచి కండిషన్ లో ఉంచాలని, అలాగే డ్రైవర్ సోదరులు బస్సును ఏకాగ్రతతో నడపాలని, సెల్ ఫోన్ డ్రైవింగ్ చేయ రాదని ముఖ్యంగా మిమ్మల్ని నమ్మి 60 మంది ప్రయాణీకులున్నారని వారిని క్షేమంగా గమ్యస్థానాలకు చేర్చ వలసిన బాధ్యత మీ పై ఉందని అలాగే ఎదుటి వాహనదారులు తప్పులను గుర్తించి సుశిక్షితులైన ఆర్టీసి డ్రైవర్ సోదరులు జరగ పోవు ప్రమాదములను అరికట్టాలని , డ్రైవర్ సోదరుల పైన ఉన్న గురుతర భాధ్యతను గుర్తుంచుకొని ప్రమాదాలు జరగ కుండా చూడవలెనని కోరడమైనది .ఈ కార్యక్రమంలో గ్యారే జ్ ఇంఛార్జి హరినాథ్ రెడ్డి, ట్రాఫిక్ ఇంఛార్జి ధనుంజయ, సుధాకర్ నాయక్ , రెడ్డెప్ప, జనార్ధన్ , అన్ని అసోసియేషన్ నాయకులు సభ్యులుపాల్గొన్నారు.

చరిత్రకు తొలి అడుగు లోకేష్ పాదయాత్ర

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర చరిత్రకు తొలి అడుగని టిడిపి పట్టణ అధ్యక్షులు పోకల సుబ్రమణ్యం (పోకల మణి) పెర్కోన్నారు. శుక్రవారం మణి పాత్రికేయులతో మాట్లాడుతూ లోకేష్ సుధీర్ఘ పాదయాత్రకు శుక్రవారం కుప్పంలో శ్రీకారం చుట్టారన్నారు. లోకేష్ సామర్థ్యానికి, తెలుగుదేశం పార్టీ భవిష్యత్తుకు అగ్ని పరీక్ష అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రాంతాలలో లోకేష్ కాలి నడకన తిరిగి క్షేత్రస్థాయిలో పరిస్థితులను కళ్ళారా చూడనున్నా రన్నారు. పాదయాత్రలో లోకేష్ భద్రత కోసం చురుకైన వాలంటీర్లును నియమించారన్నారు. ఎక్కడ ఎమీ జరిగిన అన్నింటికీ సిద్ధంగా ఉంటారన్నారు. లోకేష్ పాదయాత్ర 400 రోజులు 4000 కిలోమీటర్ల విజయవంతం కావాలని ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించామన్నారు.

ఉత్తమ సేవలందించిన వారికి ప్రశంసాపత్రాలు

విశాలాంధ్ర- లక్కిరెడ్డిపల్లె : అన్నమయ్య జిల్లా రాయచోటి పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో జరిగిన 74వ గణ తంత్ర దినోత్సవ వేడుకలలో విధి నిర్వహణలో ఉత్తమ సేవలందించిన లక్కిరెడ్డిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని మద్దిరేవుల సచివాల యంలో గ్రామ పోలీస్‌గా విధులు నిర్వహిస్తున్న నందిని జిల్లా కలెక్టర్ గిరిశా చేతుల మీదుగా ఆమె ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. అలాగే సర్కిల్ కార్యాలయంలో పనిచేస్తన్న హెడ్‌కానిస్టేబుల్ భాస్కర్ ఎస్పీ హర్షవర్ధన్‌రెడ్డి, కలెక్టర్ గిరీషా చేతుల మీదుగా ప్రశంసాపత్రాలను అందుకున్నారు.

లోకేష్ యువగళం పాదయాత్రలో పాల్గొన్న టిడిపి నేతలు

విశాలాంధ్ర-నందలూరు :: రాష్ట్రంలో అధికారంలో ఉన్న రాక్షస పాలనను అంతమొందించే దిశగా తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కుప్పంలో చేపట్టిన యువగళం పాదయాత్రలో నందలూరు టిడిపి నేతలు మాజీ జడ్పిటిసి సభ్యులు యల్లటూరు శివ రామరాజు, మాజీ సర్పంచ్ - తెదేపా బీసీ సెల్ స్టేట్ సెక్రటరీ సమ్మెట శివప్రసాద్, తెలుగు యువత నాయకులు తెలుగు యువత నాయకులు తోట శివశంకర్, చామంచి హరి పాల్గొన్నారు. పాదయాత్రలో టిడిపికి చెందిన మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీ సీనియర్ నాయకులను మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.

దృశ్య కావ్యంలా ఆకట్టుకున్న అంబేద్కర్ నాటిక

కళాకారులను, నిర్వాహకులను ఘనంగా సన్మానించిన సిఐ మురళీకృష్ణ

విశాలాంధ్ర-మదనపల్లి : భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక సిఎస్ఐ జేసియం ఫంక్షన్ హాల్ నందు భారతీయ అంబేద్కర్ సేన (బాస్) ఏర్పాటు చేసిన రిపబ్లిక్ డే సంబరాలు గురువారం రాత్రంతా ఘనంగా జరిగాయి. మదనపల్లి రెండవ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్. మురళీకృష్ణ ఈ సంబరాలకు ముఖ్య అతిథిగా హాజరై, వేడుకలను ప్రారంభిం చారు. కళాకారులు ప్రదర్శించిన వివిధ కళారూపాలు, నేతల ప్రసంగాలతో ఎంతో వేడుకగా ఈసంబరాలు జరిగాయి. ఈసందర్భంగా అంబేద్కర్ జీవిత చరిత్రపై హైదరాబాద్ కు చెందిన అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ కళాకారులు ప్రదర్శించిన "సంఘం శరణం గచ్చామి" అనే నృత్య గేయ నాటిక ఆధ్యాంతం ఉత్కంఠ భరితంగా, స్ఫూర్తి దాయకంగా సాగింది. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో సినిమాను తలపించేలా రోపొందించిన ఈ నాటిక ప్రేక్షకుల్ని విపరీతంగా ఆకట్టుకున్నది. ఈసందర్భంగా సి.ఐ మురళీకృష్ణ మాట్లాడుతూ అంబేద్కర్ బాల్యం, విద్యాభ్యాసం, వైవాహిక జీవితం, కుటుంబం, కష్టాలు కన్నీళ్లు, పోరాటాలు, ఆరాటలతోపాటు అయన దేశం కోసం కన్న కలల్ని, దేశాభివృద్ధి కోసం రూపొందించిన ప్రణాళికల్ని అద్భుతంగా ఆవిష్కరిస్తూ ఒక ఒక దృశ్య కావ్యంలా అంబేద్కర్ నాటికను కళాకారులు ప్రదర్శించడం తనను ఎంతగానో మంత్రముగ్దున్ని చేసిందని అన్నారు. కింది కులాల వాళ్లకు, మహిళలకు విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలతోపాటు ఆత్మగౌరవం, హక్కులు అందుబాటులోకి తెచ్చేందుకు అంబేద్కర్ ఎంతగా పోరాడారో నాటికలో స్పష్టంగా చూపించారన్నారు. పేదరికంతో అంబేద్కర్ యొక్క నలుగురు పిల్లలు చనిపోవడం, ఒక వైపు పిల్లల అనారోగ్యం మరోవైపు భర్త చదువు వీటి మధ్య అంబేద్కర్ భార్య రమాబాయి పడే వేదన తనను కన్నీటి పర్యంతమయ్యేలా చేసిందని కళ్లు చమర్చారు. రాజ్యాంగం రాశారు, రిజర్వేషన్లు తెచ్చారు అంటూ ఈ రెండింటికే అంబేద్కర్ ను పరిమితం చేస్తూ చాలా మంది మాట్లాడుతుంటారని, అలాంటి వారు ఈ నాటిక చుస్తే దేశం కోసం, దేశ ప్రజలందరికోసం అంబేద్కర్ చేసిన బహుముఖ సేవలు వారి అర్థమవుతాయని చెప్పారు. ఇది దేశాభిమానం గల అందరూ తప్పక చూడాల్సిన స్ఫూర్తి వంతమైన నాటిక అని చెప్పారు. అనంతరం నాటికను ప్రదర్శించిన అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ కళాకారులను, ఈ కార్యక్రమానన్ని ఏర్పాటు చేసిన భారతీయ అంబేద్కర్ సేన ప్రతినిధులను సి.ఐ మురళీకృష్ణ దుశ్శాలువలతో ఘనంగా సత్కరించి, అభినందించారు. అనంతరం బాస్ ప్రతినిధులు సి.ఐ మురళీకృష్ణను దుశ్శాలువతో ఘనంగా సత్కరించి, కృతజ్ఞతలు చెప్పారు. ాస్ వ్యవస్థాపకుడు పీటీయం శివప్రసాద్ నేతృత్వంలో గురువారం రాత్రంతా కొనసాగిన ఈ వేడుకల్లో సహాయ సాంఘిక సంక్షేమ అధికారి శ్రీరాములు నాయక్, రిటైర్డ్ ఎంఈఓ ప్రజాకవి పోతబోలు రెడ్డెప్ప, మాలమహానాడు జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ యమలా సుదర్శన్, రిటైర్డ్ డిప్యూటీ జైలర్ బురుజు లక్ష్మీనారాయణ, బీటీ కళాశాల కరెస్పాండెంట్ వైఎస్ మునిరత్నం, జి.వి.ఎస్ సంస్థ చైర్మన్ రాంబాబు, ఎస్బీఐ రిటైర్డ్ చీఫ్ మేనేజర్ మునివెంకటప్ప, సత్యసాయి జిల్లా డివియంసి సభ్యుడు ఆరుద్ర శ్రీనివాస్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు డి.వి రమణ, ఏపీ మాస్ ఏపీఓ డాక్టర్ గంగాధర్, గ్రామ జ్యోతి సంస్థ సుభద్ర, గుడ్ విల్ కంప్యూటర్స్ అధినేత అజయ్, హెడ్ కానిస్టేబుల్ రామ్మూర్తి, చైతన్య అనాధ ఆశ్రమం నిర్వాహకుడు ఆనందన్, ప్రముఖ న్యాయవాది సోమశేఖర్, కురబ సంఘం నాయకుడు జి.వి. శివకుమార్, బి.సి సంక్షేమ సంఘం నాయకుడు జెన్నే చంద్రశేఖర్ నాయుడు లతోపాటు బాస్ ప్రతినిధులు ముత్యాల మోహన్, నీరుగట్టి రమణ, సొన్నికంటి రెడ్డెప్ప, మలారి గిరిబాబు, కె.వి రత్నం, రవిశంకర్, రెడ్డిప్రసాద్, శశికుమార్ కృష్ణ, జనా, గంగాధర్, రాయల్ సూర్య, మల్లికార్జున, లక్ష్మి, మేరీ, వలసపల్లి రమణ, గెరివి మల్లేష్, తెట్టు శ్రీనివాసులు, అమీర్ తదితరులు పాల్గొని ప్రసంగించారు. బాస్ కార్యకర్తలు, వివిధ ప్రజా సంఘాల నాయకులు, విద్యార్థులతోపాటు పెద్దసంఖ్యలో ప్రజలు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు.

యువగళం యుతకు ఆదర్శం: పేర్ల పార్థసారధిరెడ్డి

విశాలాంధ్ర-వేముల: టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పేరిట చేపట్టిన పాదయాత్ర యువతకు ఆదర్శమని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారధిరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిత్తూరు జిల్లా కుప్పం నుంచి శుక్రవారం ప్రారంభించిన లోకేష్ పాదయాత్రకు ప్రజల నుంచి విశేష స్పందన లభించిందన్నారు. సుమారు 400రోజుల పాటు నాలుగువేల కిలోమీటర్ల చొప్పున పాదయాత్ర చేపడు తారన్నారు. కుప్పం నుంచి ప్రారంభించిన పాదయాత్ర శ్రీకాకుళం జిల్లా ఇచ్చాపురం ముగుస్తుందన్నారు. దారిపొడవునా ప్రజా సమస్యలను తెలుసుకోవడానికి లోకేష్ ప్రాధాన్యత నిస్తారన్నారు. వైసీపీ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు ప్రజలు నోచుకోలేదన్నారు. ముఖ్యమంత్రి జగన్ వైఫల్యాలను ప్రజలకు సాక్ష్యాధారాలతో ప్రజలకు వివరిస్తారన్నారు. తాము కూడా లోకేష్ పాదయాత్రకు సంఘీభావం ప్రకటించి ఆ మేరకు తమపార్టీ వీరాభిమాని కూనపురి నాగేంద్ర ఆధ్వర్యంలో 101 కొబ్బరికాయలను సమర్పించామన్నారు. ఎన్నికల ముందు ప్రతిపక్షనేతగా జగన్ ఇచ్చిన హామీలు పూర్తిస్థాయిలో నెరవేరలేదన్నారు. ప్రతి ఏటా జనవరిలో యువత ఉద్యోగ, ఉపాధి కోసం జాబ్ కేలండరు విడుదల చేస్తామని చెప్పిన జగన్ ఆ మేరకు ఆచరణలో పూర్తిగా విఫలమయ్యారని ధ్వజమెత్తారు. వైసీపీ ప్రభుత్వ అసమర్థ పాలన విధానం వల్ల రైతులు, వ్యాపారులు, విద్యార్థులు, మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. మద్యం, ఇసుక, మైనింగ్‌తో పాటు మట్టి మాఫియా రాజ్యమేలుతోందన్నారు. ఈ నాలుగేళ్ల పాలనలో దోచుకోవడం దాచుకోవడం మినహా ఆవగింజంత అభివృద్ధి కూడా జరుగలేదని పార్థసారధిరెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. జగన్ నియంతృత్వ పాలనకు చరమగీతం పాడేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని వెల్లడించారు. లోకేస్ పాదయాత్ర దిగ్విజయం కావాలని వేడుకున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ మండల ఇన్‌చార్జి బ్రహ్మయ్య, కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బ్రహ్మయ్య, మాజీ ఎంపీపీ ఓబయ్య, పార్లమెంట్ కార్యదర్శి ఓబుళరెడ్డి యాదవ్, మాజీ సర్పంచ్ నాగేశ్వరమ్మా దంపతులు, కొత్తపల్లి రమణారెడ్డి, గొందిపల్లె నాగభూషణం రెడ్డి(చంటి), సోమశేఖర్ రెడ్డి,అన్నారెడ్డి శ్రీనివాసులరెడ్డి,వెంకటేష్, ప్రకాష్,హరీష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

జంతువుల పట్ల మానవత్వంతో వ్యవహరించాలి

- పశువైద్యధికారి డా. హరివిందరెడ్డి

విశాలాంధ్ర -మైలవరం : అన్ని జంతువుల పట్ల మానవత్వం,దయ, కరుణతో గౌరవించేలా అవగాహన కలిగి ఉండాలని వద్దిరాల పశువైద్యధికారి హరి విందరెడ్డి తెలిపారు. శుక్రవారం ఉదయం మండల పరిధిలోని వద్దిరాల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు జంతువుల పట్ల ఎలా వ్యవహరించాలో వివరించారు. ఈ సందర్భంగా హరివిందరెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జనవరి 14 నుండి జనవరి 30 వరకు జంతు సంక్షేమ పక్షం జరుపుకుంటమని తమ దురాశల కోసం దుర్వినియోగం దోపిడీ చేయకూడదనేది మానవుల బాధ్యత అని తెలిపారు.ప్రస్తుత కాలంలో కూడా మనం జంతువులతో సహజీవనం చేయడం నేర్చుకోవడం చాలా ముఖ్యంమని,జంతువులను మానవత్వంతో, కరుణతో చూసేలా చూడటం మన నైతిక బాధ్యతని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

టిడిపి ఆధ్వర్యంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'

విశాలాంధ్ర - చెన్నూరు, కమలాపురం : నగర పంచాయతీ పరిధి లోని 19వ వార్డులోని కుమ్మరి వీధిలో తాలింపు వీధిలో "ఇదేం ఖర్మ - మన రాష్ట్రానికి" కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. పంచాయతీ టిడిపి నాయకులు జిల్లా మైనార్టీ అధ్యక్షుడు ఖాదర్ భాషాలు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నరసింహారెడ్డి ఆదేశాల మేరకు మున్సిపాలిటీ పరిధిలో 19వ వార్డు లో "ఇదేం ఖర్మ - మన రాష్ట్రానికి" కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ నాయకులు ఇంటి ఇంటికి వెళ్ళి ఈ ప్రభుత్వంలో కమలాపురం నగర ప్రజలు పడుతున్న ఇబ్బందులపై అభిప్రాయాలు తెలుసుకుని, పార్టీ ఇచ్చిన అభిప్రాయ సేకరణ పత్రంలో వివరములు సేకరించామన్నారు. పార్టీ నిర్దేశించిన ఫోన్ నెంబర్ 9261292612 కి మిస్డ్ కాల్ ఇవ్వమని, రాబోయే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి గెలిపించాలని వారు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో అన్వర్ భాష, యశ్వంత్, అజంతుల్లా, శ్రీను, చంద్ర రెడ్డి, సుబ్బారెడ్డి, ఐటీడీపీ అబ్దుల్ నబి తదితరులు పాల్గొన్నారు.

నరేంద్ర మోడీ నిర్వహించే పరీక్షపై చర్చలో విద్యార్థులు

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరు నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నిర్వహించే పరీక్షపై చర్చా కార్యక్రమంలో దువ్వూరు మండలంలోని గుడిపాడు లో శంకరాచార్య హై స్కూల్ లో మాచనూరు సుబ్బరాయుడు విద్యార్థులతో కలిసి పరీక్షపై చర్చ కార్యక్రమం చూశారు. పరీక్ష సమయంలో విద్యార్థులపై ఒత్తిడి పెంచరాదని తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు వివరించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విద్యార్థుల కోసమే ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ ఎం రామ్మోహన్ రెడ్డి, స్కూల్ ప్రిన్సిపాల్ విజయలక్ష్మి మరియు ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఏఐఎస్ఎఫ్ అన్నమయ్య జిల్లా ప్రథమ మహాసభలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర -రాజంపేట: ఏఐఎస్ఎఫ్ అన్నమయ్య జిల్లా ప్రథమ మహాసభలను జయప్రదం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోటేశ్వరరావు తెలిపారు. స్థానిక రాజంపేట పట్టణంలోని ఏఐటీయూసీ కార్యాలయంలో మహాసభలకు సంబంధించిన కరపత్రాలను వారు విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రిటిష్ పరాయి పాలకుల బానిస చర నుండి మాతృభూమి విముక్తికై వీరోచిత స్వాతంత్ర ఉద్యమంలో పొత్తిళ్లలోనే పిడికిలి బిగించి స్వాతంత్రం మా జన్మ హక్కు అని చాటింది అఖిలభారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ అని అన్నారు. భారతదేశ భారతదేశ విద్యార్థి లోకాన్ని ఏకం చేసి 1936 ఆగస్టు 12న ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని లక్నో నగరంలోని బెనారస్ విశ్వవిద్యాలయంలో పుట్టి ,పెరిగి అశేష త్యాగాలు చేసి సుదీర్ఘ చరిత్ర కలిగి ,87వ సంవత్సరంలోకి అడుగుపెట్టిన ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని అన్నారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు దాటింది విద్యార్థులకు యువకులకు వరాల జల్లులు కురిపించిన జగన్ ప్రభుత్వం నేతి బీరకాయలో నెయ్యి రుచి చూడమంటూ మళ్లీ మన ప్రభుత్వం రావాలి అంటున్నారు .నాడు నేడు అభివృద్ధి పనులతో ప్రజాధనాన్ని ఆర్భాటంగా ఖర్చు చేసిన జగన్ సర్కార్ నూతన జాతీయ విద్యా విధానంలో భాగంగా 117 జీవోతో రాష్ట్రంలో దాదాపు 5000 పైగా ప్రాథమిక పాఠశాలలను విలీనం చేసి ఉపాధ్యాయులను కుదించింది. అందువల్ల ప్రాథమిక విద్యకు విద్యార్థులు దూరమవుతున్నారన్నారు. అంతేకాక విద్యా సంవత్సరం ముగుస్తున్న ఇంకా విద్యార్థులకు అన్ని సబ్జెక్టులకు పుస్తకాలు అందించని పరిస్థితి ఈ దుర్మార్గపు ప్రభుత్వంది. అమ్మ ఒడి, గోరుముద్దలు, జగనన్న విద్యా కానుక, వసతి దీవెన ప్రకటించిన జగన్ సర్కార్ అనేక రకాల ఆంక్షలు, షరతులు పెట్టి చదువుకు దూరం చేస్తూ విద్యార్థులపై సవతి తల్లి ప్రేమ చూపుతున్నది. ప్రైవేట్ విద్యాసంస్థల్లో పీజీ, ఎంసీఏ, ఎంబీఏ, ఎం కామ్, ఎంఎస్సీ చదువుకున్న విద్యార్థులకు జీవో నెంబర్ 77 తీసుకువచ్చి ఫీజు రియంబర్స్మెంట్ అందించకుండా మోసం చేస్తున్నదన్నారు. దశాబ్దాలుగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ,సంక్షేమ వసతి గృహాలకు నిధులు మంజూరు చేయటం లేదు . పందులతో, దోమలతో మురికి కుప్పలుగా ఉన్న అద్దె భవనాలలో విద్యార్థులు జీవనం సాగిస్తున్నారన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలను అందించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులు మరియు అన్ని రంగాలలో భర్తీ చేస్తామని చెప్పి ఇప్పటికీ డీఎస్సీ నోటిఫికేషన్లు వదలలేదు. ప్రభుత్వం కొత్త జూనియర్ కళాశాలలను ప్రకటించిన లెక్చరర్స్ నోటిఫికేషన్ వదల లేదు. రాష్ట్రంలో ఇంటర్ విద్యను మొత్తంగా నారాయణ చైతన్య కార్పొరేట్ సంస్థలకు అప్పజెప్పారు. రాష్ట్రంలో ఐటిఐ ,పాలిటెక్నిక్ కళాశాలు, బీటెక్ కళాశాలలు, విశ్వవిద్యాలయాలకు నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని, అలాగే ఖాళీగా ఉన్న ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేయాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య పోరు సలుపుతున్నదని వారు అన్నారు.ఈ క్రమంలోనే ఏఐఎస్ఎఫ్ అన్నమయ్య జిల్లా ప్రథమ మహాసభలను నిర్వహిస్తున్నామని కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టే విధంగా భవిష్యత్తు పోరాటాల కార్యాచరణను ఈ మహాసభల్లో రూపొందిస్తామని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు దినేష్, రాజంపేట నియోజకవర్గ కార్యదర్శి మహమ్మద్, ఉపాధ్యక్షుడు రవి, సుదర్శన్ హరి పాల్గొన్నారు.

వ్యభిచార కేంద్రంపై పోలీసుల దాడులు

నిర్వాహకురాలు సహా నలుగురు అరెస్ట్..

విశాలాంధ్ర- మదనపల్లి : మదనపల్లిలో పోలీసులు ఓ వ్యభిచార గృహంపై అర్ధరాత్రి వేళ దాడులు నిర్వహించి నలుగురు బ్రోతల్స్ ను అరెస్టుచేశారు. వేపచారుల అరెస్టుకు సంబంధించి ఒకటవ పట్టణ ఎస్సై హరిహర ప్రసాద్ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. మదనపల్లి పట్టణం, బెంగుళూరు రోడ్డులోని నక్కలదిన్నె తండాలో పెద్దఎత్తున వ్యభిచారం నిర్వహిస్తున్నట్లు ముందస్తు సమాచారం అందిందన్నారు. ఈ మేరకు సిబ్బందితో వెళ్లి వ్యభిచార గృహంపై దాడులు నిర్వహించా మన్నారు. ఈ దాడుల్లో నిర్వాహకురాలు భారతి, సుభాషిని, షేక్ సల్మా, చీకిలబైలుకు చెందిన విటుడు సుమన్25 లను అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్కు తీసుకువచ్చి విచారణ అనంతరం వారిపై కేసు నమోదు చేసి శుక్రవారం అరెస్టు చేశా మని ఎస్ ఐ తెలిపారు.

స్వాతంత్ర్య ఉద్యమానికి దశ-దిశ నిర్దేశించింది పత్రికలే!

- జాతీయోద్యమ ఏకీకరణ వాటితోనే సాధ్యమైంది
- పీలేరులో ఎస్వీయూ విశ్రాంత ఆచార్యులు మేడిపల్లి రవికుమార్

విశాలాంధ్ర-పీలేరు: సుదీర్ఘకాలం సాగిన భారత స్వాతంత్ర ఉద్యమానికి దశ దిశ నిర్దేశించి జాతీయ ఉద్యమకారుల ఏకీకరణ చేసింది ఆనాటి పత్రికలోని శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీ తెలుగు శాఖ విశ్రాంత ఆచార్యులు మేడిపల్లి రవికుమార్ పేర్కొన్నారు.ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ సైన్సెస్ రీసెర్చ్ (ఐసీసస్సార్) సౌజన్యంతో పీలేరు సంజయ్ గాంధీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం జరిగిన "భారత స్వాతంత్రోద్యమంలో తెలుగు పత్రికలు మరియు జర్నలిజం పాత్ర" అనే అంశంపై జరుగుతున్న రెండు రోజుల జాతీయ సదస్సు ప్రారంభోత్సవంలో ఆయన కీలక ఉపన్యాసం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని విభిన్న ప్రాంతాల్లో విభిన్న రూపాల్లో జరుగుతున్న స్వాతంత్ర పోరాటానికి జాతీయోద్యమ రూపులిచ్చి ఉద్యమ లక్ష్యం పక్కదారి పట్టకుండా దిశా నిర్దేశం చేసింది పత్రికలేనన్నారు. పురాణాలు, ఇతిహాసాల వల్ల సాధ్యం కానీ జాతి ఏకీకరణ పత్రికల ద్వారానే సాధ్యమైందని, కేవలం స్వాతంత్ర సాధన ఏకైక లక్ష్యంతో, స్వాతంత్ర ఉద్యమ ప్రచారానికి ఆవిర్భవించిన అనేక పత్రికల ద్వారా స్వాతంత్ర సాధన కాసింత సులభమైందన్నారు. సాంకేతికత ఏమాత్రం లేని ఆ రోజుల్లో పత్రికలు లేకుంటే స్వాతంత్ర్య సాధన మరికొన్ని దశాబ్దాల పాటు ఆలస్యమయ్యేదని అభిప్రాయపడ్డారు. లావా పేక్ష లేకుండా కేవలం ప్రజల మనోభావాలను ప్రతిబింబించేలా, బ్రిటిష్ పాలకుల దోపిడీ విధానాలను ఎండగట్టేలా అనేకమంది నాయకులు తమ సొంత ఖర్చులతో పత్రికలు నడిపారని, పత్రికా నిర్వహణ కారణంగా వారు ఏళ్లకు ఏళ్లు జైల్లో శిక్షలు అనుభవించారని గుర్తు చేశారు. తమ మత ప్రచారం కోసం బ్రిటిష్ పాలకులు ప్రారంభించిన పత్రికా వ్యవస్థను జాతీయోద్యమ నాయకులు దేశ స్వాతంత్ర ఉద్యమ ప్రచారానికి దేశ పరిస్థితులకు తగినట్లుగా మలుచుకున్నారని, రాజారాం మోహన్ రాయ్ వంటి వారు అనేక భాషల్లో పత్రికలు వెలువరించి పోరాటాలను సామాన్యులకు చేరవేస్తే దాదాబాయి నవరోజి లాంటివారు బ్రిటిష్ పాలకులు దేశాన్ని దోచుకుంటున్న వైనాన్ని పత్రికల ద్వారా సామాన్యుల కళ్ళకు కట్టినట్లు తెలియజేసి చైతన్యం కలిగించారన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ సైతం "యంగ్ ఇండియా" "హరిజన్" పత్రికల ద్వారా తన మనోభావాలను ప్రజలకు చేరవేసే వారనీ, పత్రికలు లేని భారతదేశ స్వాతంత్ర ఉద్యమాన్ని ఊహించుకోవడం కష్టమన్నారు. దేశం కోసం ఆవిర్భవించిన పత్రికల్లో పనిచేసిన జర్నలిస్టులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా బ్రిటిష్ వారి నిర్బంధాల నడుమ ఉద్యమ గమనాన్ని, స్థితిగతులను ప్రజలకు నిర్భయంగా తెలియజేశారన్నారు. దేశ స్వాతంత్రం సిద్ధించిన తర్వాత జాతీయ నాయకులుగా చలామణి అయిన అనేకమంది నేతలు పత్రికల ద్వారానే ప్రజలకు చేరువయ్యారని తెలిపారు. అంతటి ఘన చరిత్ర గల పత్రికలు కాలానుగుణంగా అనేక మార్పులకు లోనయ్యాయని, గతం నుంచి గుణపాటాలు నేర్చుకుంటూ వర్తమానాన్ని బేరీజు వేసుకుని భవిష్యత్తును నిర్మించుకుంటే మరో వదల వరకు పత్రికలు మనుగడ సాగించగలరని జోష్యం చెప్పారు.శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయ ఆంగ్ల శాఖాధ్యక్షురాలు ఆచార్య పెద్ది హరిపద్మారాణి మాట్లాడుతూ కేవలం దేశభక్తిని ప్రచారం చేయడం కోసమే ఆనాడు అనేక పత్రికలు ఆవిర్భవించాయని, 1857లో జరిగిన సిపాయిల తిరుగుబాటు తర్వాత దేశంలో పత్రికల స్థాపన పెరిగిందని, తద్వారా స్వాతంత్ర ఉద్యమం కుగ్రామాలకు సైతం చేరి స్వాతంత్ర సాధనలో ప్రజలను ఏకం చేయడంలో నాయకులకు ఉపయోగపడిందన్నారు.కుప్పంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జింక లక్ష్మీనారాయణ మాట్లాడుతూ దేశ ప్రజలను కుటుంబ సభ్యుల మార్చి స్వాతంత్ర ఉద్యమంలో భాగస్వామ్యులని చేసిన ఘనత ఆనాటి పత్రికలదన్నారు.ఉస్మానియా విశ్వవిద్యాలయ తెలుగు శాఖ సహాయాచార్యులు డాక్టర్ రఘు మాట్లాడుతూ గతంలో దేశ ప్రయోజనాలే పరమావధిగా పనిచేసిన పత్రికలు ప్రస్తుతం తాము అవలంబిస్తున్న ధోరణిపై తులనాత్మక సమీక్ష చేసుకోవాలని సూచించారు.విశ్రాంత అధ్యాపకులు డాక్టర్ సమరం రామచంద్రారెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమ సమయంలోని తెలుగు పత్రికల ద్వారా దేశానికి ఎన్జీరంగా, తెన్నేటి విశ్వనాథం, బెజవాడ గోపాల్ రెడ్డి వంటి మహోన్నత దాయకులు దొరికారన్నారు.సదస్సు సమన్వయకర్త పీలేరు డిగ్రీ కళాశాల తెలుగు శాఖ అధ్యక్షులు కరణం శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ మానవ జీవన పరిణామ క్రమాన్ని సభ్య దిశలో నడిపి ఆలోచనల మధనానికి వేదికగా నిలిచి అనేక సామాజిక శాస్త్రీయ ఆవిష్కరణలకు పత్రికలు వేదికలుగా నిలిచాయన్నారు.అనంతరం రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి సదస్సు హాజరైన అధ్యాపకులు, విద్యార్థులు సమర్పించిన పత్రాలతో ముద్రించిన పుస్తకాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఏపీజీసీజీడీఏ అధ్యక్షుడు నరసింహులు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ శివరామిరెడ్డి, అధ్యాపకులు రమేష్ చంద్రబాబు, వెంకటరత్నం, కవిత, రజని, వెంకట రమణయ్య, సంధ్య, నారాయణస్వామి, సైపుల్ల, కిషోర్ కుమార్ రెడ్డి, తిరుపాల్ రెడ్డి, ఎర్రయ్య, రామచంద్ర, రాంబాబు, సుధాకర్ రెడ్డి, రామకృష్ణ, భరణినాథరెడ్డి, హరిప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో నీతి నైపుణ్యాల పెంపునకు వేమన పద్య పోటీలు

విశాలాంధ్ర-పీలేరు: రెడ్డి వెల్ ఫేర్ సేవాసమితి అధ్యక్షులు స్వరూప్ కుమార్ రెడ్డి (ఎల్.ఐ.సీ) కార్యదర్శి విజయ భాస్కర్ రెడ్డి,(సీ.ఎన్.ఆర్ యాజమాన్యులు),ట్రెజర్ సురేంద్రనాథ్రెడ్డి (డిష్) పీలేరు వారి ఆధ్వర్యంలో విశ్రాంత గురుకుల ప్రధానోపాధ్యాయులు సుధాకర్ రెడ్డి ఆర్గ్ నాజర్ గా స్థానిక ఆర్యవైశ్య కళ్యాణమండపమునందు వేమన జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని ప్రభుత్వ, గురుకుల , ప్రయివేట్ పాఠశాలల విద్యార్థులకు వేమన పద్యపోటీలు నిర్వహించారు. అధ్యక్షులు విద్యార్థుల్లో నీతి నైపుణ్యాలను పెంపొందించుటకు వేమన పద్య పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. దాదాపు ఇరవై పాఠశాలల నుండి పాఠశాలకు ఇద్దరు చొప్పున 40మంది విద్యార్థులు ఒక్కొక్కరు ఎనిమిది పద్యాలను పాడి వినిపించారు. న్యాయనిర్ణేతలుగా సీ.ఆర్.పీ జలనూరి మురళీధర్ రాజు,మరియు శ్రీమేధ జూనియర్ కళాశాల తెలుగు అధ్యాపకుడు వెంకట రత్నం, మెయిన్ ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు భాస్కర్ వ్యవహరించారు.వీరిలో బాలయోగి గురుకుల విద్యార్థిని 3116 మొదటి బహుమతిని, ఫయస్.వీ.యస్.యన్ పాఠశాల విద్యార్థిని 2116 ,పీలేరు బా లికోన్నతపాఠశాల విద్యార్థిని 1116 రూపాయలను నగదు బహుమతితోపాటు జ్ఞాపిక,ప్రశంశాసా పత్రం అందుకున్నారు. మరియు పది పాఠశాలల విద్యార్థులకు ప్రోత్సాహక నగదును 516 నగదు తో పాటు జ్ఞాపిక,ప్రశంసా పత్రంబహుమతిని అందించారు. న్యాయ నిర్ణేతలకు శాలువతో సన్మానించారు. మిగిలిన విద్యార్థులకు రాత పాక్స్ ను అందించారు. ఈకార్యక్రమములో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

74 ఏళ్ల గణతంత్ర వేడుకల్లో వీడని కులవివక్ష

- మాలమహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణ్ కుమార్ ఆవేదన

విశాలాంధ్ర-పీలేరు: మాలమహనాడు రాయలసీమ జిల్లాల కార్యదర్శి నగరిమడుగు సుబాష్ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ కూడలిలో అంబేద్కర్ విగ్రహనికి పూలమాలలు వేసి నివాళులర్పించి కళ్ళకు గంతలు ధరించి నిరసన ప్రదర్శన నిర్వహించారు కార్యక్రమంలో మాలమహనాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వం ఉన్నత ఆశయంతో 125 అడుగుల అంబేద్కర్ గారి విగ్రహ స్థాపనను స్వాగతిస్తున్నామన్నారు కాని ప్రభుత్వ ఆశయానికి తూట్లు పొడుస్తూ నిన్నటి రోజు జనవరి 26 2023 వతేదీన పీలేరు పట్టణంలో 74 ఏళ్ల గణతంత్ర దినోత్సవ వేడుకల్లో స్థానిక కోర్ట్ ప్రాంగణం, మండల ప్రజా పరిషత్,వ్యవసాయ మార్కెట్,ఎ.పి.యస్.ఆర్. టి.సి,యం. వి.ఐ, అటవీశాఖ, పంచాయతీ కార్యాలయం,ప్రభుత్వ వైద్యశాల, ప్రభుత్వ,ప్రైవేటు విద్యా సంస్థల కార్యాలయాలలో జరిగిన జెండా ఆవిష్కరణలో ఉద్దేశ పూర్వకంగానే రాజ్యాంగ సృష్టికర్త బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటాన్ని విస్మరించి కేవలం మిగతా దేశ నాయకులను గౌరవించడం వారిలోని కులతత్వానికి పరాకాష్టని ప్రపంచ మేధావి భారత రాజ్యాంగం నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆరోజున పోరాడితేనే మన భారతదేశానికి గణతంత్ర దినోత్సవం వచ్చింది కానీఇక్కడ ఉన్నకుల, మనువాద, ఉపాధ్యాయులు,అధికారులు, రాజకీయనాయకులకు తెలియదా గణతంత్రం వచ్చింది కేవలం అంబేద్కర్ వలన సాధ్యమైందని ఆయన ప్రతిభను గుర్తించండి అంబేద్కర్ కొందరివాడు కాదు అందరి వాడు కేవలం ఒక్క సామాజికవర్గానికి ఆయన్ను అపాదించకండి భారత రాజ్యాంగాన్ని గౌరవించని వీరు గణతంత్ర దినోత్సవం చేయొచ్చు అని ఆవేదన వ్యక్తంచేశారు. కార్యక్రమంలో పంచాయితీ కార్మికుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ధనాసి వెంకట్రామయ్య, మేము సైతం సమాజం కోసం వ్యవస్థాపక అధ్యక్షులు షేక్ షాహిన్ షా, మాల మహనాడు మండల ప్రధాన కార్యదర్శి రేగంటి హరిబాబు,కోశాధికారి మద్దెల బాలగంగా ధర్,మద్దెల జనార్దన్, ఆనంద్,రవీంద్రబాబు, ప్రసాద్,రాజేంబాబు, తదితరులు పాల్గొన్నారు.

భవన కార్మికుడు ఆత్మహత్యాయత్నం విషమించిన పరిస్థితి

విశాలాంధ్ర -మదనపల్లి : కుటుంబ కలహాలతో ఓ భవన కార్మికుడు ఉరేసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. బి.కొత్తకోటలో శుక్రవారం చోటు చేసుకున్న ఘటనపై పోలీసులు, బాధితుని కుటుంబ సభ్యుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. బి కొత్తకోట పట్టణం పెయింటర్స్ కాలనీలో కాపురం ఉంటున్న చిన్న అంజి కుమారుడు జి. పెద్ద రెడ్డప్ప 36 స్థానికంగా కబోర్డ్ వర్కులు చేస్తూ భవన నిర్మాణం కార్మికుడిగా పనిచేస్తుంటాడు. ఈ క్రమంలో శుక్రవారం మధ్యాహ్నం భార్యతో గొడవ పడి మనస్థాపానికి గురి అయ్యాడు.. ఇంట్లో తన ఉంటున్న మోల్డింగ్ కమిటీ తాటితో ఉరేసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు గమనించి కేకలు వేయడంతో స్థానికులు గుర్తించి అతని ఉరి నుంచి తప్పించారు. వెంటనే స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అనంతరం హుటాహుటిన మదనపల్లి జిల్లా ఆసుపత్రికి 108 లో తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం వైద్యులు అతనికి ప్రథమ చికిత్స అందించి పరిస్థితి విషమంగా ఉందని మెరుగైన వైద్యం కోసం వెంటనే తిరుపతి రుయా వెళ్లాలని సూచించారు. ఘటనపై బి కొత్తకోట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

అంగన్వాడీ పోస్టులకు మౌఖిక పరీక్ష

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: అన్నమయ్య జిల్లాలోని వివిధ ఐసిడియస్ ప్రాజెక్ట్ పరిదిలో ఖాళీగా ఉన్న అంగన్వాడి కార్యకర్తలు, సహాయకురాలు మరియు మినీ అంగన్వాడి కార్యకర్తల నియామకం కొరకు అర్హత కలిగిన అభ్యర్థులకు రెవిన్యూ డివిజన్ల వారీగా మౌఖిక పరీక్ష నిర్వహించబడునని ఐసిడిఎస్ పిడి ధనలక్ష్మి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో వివిధ ఐసిడియస్ ప్రాజెక్ట్ పరిదిలో అంగన్వాడి కార్యకర్తలు 48, సహాయకురాలు 109, మరియు మినీ అంగన్వాడి కార్యకర్తలు11 పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. వీటి నియామకాల కొరకు వచ్చిన దరఖాస్తులను పరిశీలించడం జరిగిందన్నారు. అర్హత కలిగిన అభ్యర్థులకు రెవిన్యూ డివిజన్ల వారిగా దిగువ తెలిపిన తేదీలల్లో మౌఖిక పరీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. మదనపల్లి డివిజన్ కు సంబంధించి ఈ నెల 31వ తేదీ ఉదయం10 గంటలకు సబ్ కలెక్టర్ కార్యాలయం మదనపల్లి నందు హాజరు కావాలన్నారు. రాయచోటి డివిజన్ కు సంబంధించి ఫిబ్రవరి 1వ తేదీ ఉదయం 10.00 గంటలకు రెవిన్యూ డివిజనల్ అధికారి వారి కార్యాలయం, రాయచోటి. రాజంపేట డివిజన్ కు సంబంధించి 01.02.2023వ తేది మధ్యాహ్నం 2.00 గంటలకు సబ్ కలెక్టర్ వారి కార్యాలయము రాజంపేట నందు హాజరు కావాలన్నారు. అర్హత కలిగిన అభ్యర్థులు వారి యొక్క రెవిన్యూ డివిజన్ కు కేటాయించిన తేదీలలో మౌఖిక పరీక్షకు అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్స్ తీసుకొని హాజరుకాలన్నారు. ఒరిజినల్ సర్టిఫికెట్స్ లేని అభ్యర్థులను మౌఖిక పరీక్షకు అనుమతించబడదన్నారు.

తల్లిదండ్రులు సెల్ ఫోన్ లాక్కొన్నారని విషం తాగిన యువతి

విశాలాంధ్ర -మదనపల్లి :తల్లిదండ్రులు సెల్ ఫోన్ వాడొద్దని లాగేసుకోవడంతో ఓ యువతి మనస్తాపంతో విషం తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడింది. బి కొత్తకోట మండలం లో చోటుచేసుకున్న ఘటనపై పోలీసుల కథనం.. అన్నమయ్య జిల్లా, బి కొత్తకోట మండ లానికి చెందిన (17) ఇంటర్ మానేసి ఇంటిపట్టునే ఉంటూ తల్లిదండ్రులతో కలసి కూలి పనులు చేస్తోంది. ఈ క్రమంలో గురువారం ఉదయం తల్లిదండ్రులతో కలిసి పొలం పనులకు వెళ్లి సాయంత్రం ఇంటికి వచ్చిన యువతి సెల్ ఫోన్ తీసుకుని పక్కకెళ్ళి మాట్లాడుతూ ఉండగా గమనించిన తల్లిదండ్రులు లాగేసుకుని సెల్ వాడొద్దని మందలించారు. దీంతో తీవ్ర మనస్తాపం చెందిన మనస్తాపం చెందిన యువతి ఇంట్లో వున్న విషం తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. గమనించిన కుటుంబ సభ్యులు బాధ్యతరాలని చికిత్స నిమిత్తం హుటాహుటిన మదనపల్లి జిల్లా ఆస్పత్రికి తరలించారు ఆస్పత్రి అత్యవసర విభాగం వైద్యులు ఆమెకు ప్రథమ చికిత్సలు అందించడంతో ప్రాణాపాయం తప్పి కోలుకుంటోంది. ఘటనపై బి కొత్తకోట పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఆహార భద్రతతో పాటు ఆరోగ్య భద్రతను పాటించాలి

- జిల్లా చైర్మన్

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : ఆహార భద్రతతో పాటు ఆరోగ్య భద్రత పాటించాలని అన్న మ య్య జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి పేర్కొన్నారు. అంతర్జాతీయ చిరుధాన్యాలు 2023 సంవత్సరం సందర్భంగా అనంతరాజుపేట జడ్పీ హైస్కూల్ ప్రాంగణంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో చిరుధాన్యాల సాగుపై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిరుధాన్యాలకు ప్రభుత్వం గిట్టుబాటు ధర ప్రకటిం చిందన్నారు. ప్రతి రైతు చిరుధాన్యాలపై దృష్టి సారించాలన్నారు. వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు సలహాలు పాటించి చిరుధాన్యాలు సాగు చేయాలన్నారు. రసాయన ఎరువులకు స్వస్తి పలికి సేంద్రియ ఎరువులను ఉపయోగించి అదిక దిగుబడులు సాధించాలన్నారు. ఈ సదస్సులో వ్యవసాయ సహాయ సంచాలకులు కె కవిత, జిల్లా వనరుల కేంద్రం అన్నమయ్య జిల్లా రాయచోటి డిడిఏ (ఎఫ్టిసి) సావిత్రి, జడ్పిటిసి పాలెంకోట రత్నమ్మ, ఎంపిటిసిలు బందారు మల్లికార్జున, పందేటి జనార్ధన్ రాజు, కోడూరు వ్యవసాయ శాఖ అధికారి జి సుధాకర్, ఉద్యానశాఖ అధికారిణి ఎస్ ఆసియా, వ్యవసాయ అధికారులు శ్రీనివాసులు, కృష్ణ చైతన్య, సర్పంచి పెంచలమ్మ, ఉపసర్పంచ్ సుబ్రమణ్యం, విద్యార్థులు మానవహారంగా ఏర్పడి చిరుధాన్యాల ప్రాముఖ్యత గురించి వివరించారు.

లోకేష్ బాబు పాదయాత్రలో సుగవాసి ప్రసాద్ బాబు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు శ్రీకారం చుట్టిన 400 రోజులు 4000 కిలోమీటర్ల యువగళం పాదయాత్ర శుక్రవారం నాడు కుప్పంలోని శ్రీప్రసన్న వరదరాజ స్వామి దేవాలయాన్ని దర్శించుకుని ప్రారంభించారు, ఈ పాదయాత్రలో లోకేష్ బాబుతో పాటు మాజీ టీటీడీ పాలకమండలి సభ్యులు రాయచోటి తెలుగుదేశం పార్టీ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు స్వామివారిని దర్శించుకుని కుప్పంలోని సభ నిర్వహించిన ప్రదేశానికి లోకేష్ బాబు తో పాదయాత్ర చేస్తూ చేరుకున్నారు.

వైజ్ఞానిక ప్రదర్శనలతో వెలుగులోకి సృజనాత్మక శక్తి : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: వైజ్ఞానిక ప్రదర్శనలతో విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకత శక్తి వెలుగులోకి వస్తుందని రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు. అన్నమయ్య జిల్లా రాయచోటి లోని సాయి ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం నుండి రెండు రోజులపాటు జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ ప్రారంభ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలనతో ఈ సైన్స్ పండగ అట్టహాసంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ విద్యార్థులందరూ చిన్ననాటి నుండే సైన్స్ పట్ల ఆసక్తిని పెంపొందించుకోవాలన్నారు. వైజ్ఞానిక ప్రదర్శన విద్యార్థులలో దాగివున్న సృజనాత్మకతకు సాన పెట్టే విధంగా ఉండాలన్నారు. దేశం అభివృద్ధి చెందాలంటే సైన్స్ తోనే అది సాధ్యమవుతుందన్నారు. మానవ మనుగడకు సైన్సు ఎంతగానో ఉపయోగ పడుతోందన్నారు. ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా విద్యార్థులు పరిశీలించటం అలవాటు చేసుకోవాలని అప్పుడే మనం అనుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చని భావి శాస్త్రవేత్తలుగా ఎదగవచ్చన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞాన శాస్త్ర అభివృద్ధికి కృషిచేస్తోందన్నారు. విద్యార్థులలో సృజనాత్మకను వెలికితీసేందుకు, సైన్స్ పై ఆసక్తిని పెంపొందించేందుకు సైన్స్ ఎక్సిబిషన్ ను నిర్వహించడం అభినందనీయమన్నారు. సమావేశం అనంతరం విద్యార్థుల ప్రాజెక్టులను డీఈవో రాఘవరెడ్డి ఇతర అధికారులతో కలిసి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి పరిశీలించారు. ప్రాజెక్టుల విశేషాల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, లక్కిరెడ్డిపల్లె ఎంపిపి మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి, కౌన్సిలర్లు సుగవాసి ఈశ్వర్ ప్రసాద్,సుగవాసి శ్యామ్, పిఆర్టియు రాష్ట్ర క్రమశిక్షణ సంఘ చైర్మన్ శ్రీనివాస రాజు, స్పోర్ట్స్ జిల్లా సెక్రెటరీ మడితాటి నరసింహా రెడ్డి,వైఎస్ఆర్ టీఎఫ్ నేత రెడ్డెప్ప రెడ్డి, సాయి విద్యాసంస్థల డైరెక్టర్ సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.